WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం 22 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 235
పేజీలు: 08 | వెల: రూ.2:00



## లిపులేఖ్ ప్రాంతంపై నేపాల్ అభ్యంతరం

**ఇది తమ భూభాగమంటూ కొత్త వాదన తిప్పికొట్టిన భారత విదేశాంగ శాఖ**

న్యూఢిల్లీ,ఆగస్ట్21(సాక్ష్యం): లిపులేఖ్ ప్రాంతపై నేపాల్ అభ్యంతరం తెలపడంతో పాటు, ఇది తమ భూభాగమంటూ కొత్త వాదనను తెరపైకి తెచ్చింది. అయితే భారత విదేశాంగ శాఖ దీనిని తిప్పికొట్టింది. ఈ వాదనలో నిజలం లేదని

మిగతా 2 లో..



## రాష్ట్రాల ఆదాయం తగ్గకుండా చూడాలి: భట్టి


న్యూఢిల్లీ,ఆగస్ట్21(సాక్ష్యం): రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీ వాటా ప్రకారం జరగడం లేదని అన్నారు. ఢిల్లీలో జిఎస్టి సమావేశంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆదాయాలు పడిపోకుండా చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు. సంక్షేమ పథకాలు, మౌలిక

మిగతా 2 లో..

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు జరిగాయి. కమిషన్ ఏర్పాటు , దాని నివేదిక రూపొందింపు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా జరిగిందని కేసీఆర్ తరపు లాయర్ కోర్టులో వాదించారు. కమిషన్‌కు విచారణ చేసే అర్హత లేదని, నివేదికలో తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చట్టపరంగా, సాంకేతిక , ఆర్థిక నిబంధనలకు అనుగుణంగా జరిగిందని తెలిపారు. కానీ కమిషన్ ఈ అంశాలను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు ఉద్దేశంతో కమిషన్‌ను ఏర్పాటు చేసిందని వాదించారు. నివేదిక ప్రభుత్వానికి అనుకూలంగా రూపొందించారని.. నివేదికలో తమ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఆరోపణలు చేయడం, తమకు సరైన నోటీసులు ఇవ్వకపోవడం , సాక్షులను ప్రశ్నించే అవకాశం కల్పించకపోవడం సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకమని కేసీఆర్ తరపు లాయర్ వాదించారు

# త్వరగా తేల్చండి..

- నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తారా?
- ఇచ్చిన నివేదిక పరిస్థితి ఏంటి?
- ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?
- చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు
- కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు
- విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్
- కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు..
- కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టేయాలి
- కేసీఆర్, హరీశ్ తరపున న్యాయవాది



హైదరాబాద్,ఆగస్టు21(సాక్ష్యం): మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరపున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీశ్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీశ్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీశ్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని

మిగతా 2 లో..



## ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి

# నామినేషన్

### నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే

న్యూఢిల్లీ,ఆగస్ట్21(సాక్ష్యం): విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని

మిగతా 2 లో..

## సినీ కార్మికుల సమ్మెకు తెర

### 22.5 శాతం పెంచేందుకు అంగీకారం

హైదరాబాద్,ఆగస్టు21(సాక్ష్యం): గత 18 రోజులుగా తెలుగు సినీ పరిశ్రమను స్తంభింపజేసిన కార్మికుల సమ్మెకు తెరపడింది. కార్మికుల వేతనాలను 22.5 శాతం పెంచేందుకు నిర్మాతలు అంగీకరించడంతో ఈ ప్రతిష్టంభన వీడింది. తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన చర్చలు సఫలం కావడంతో, శుక్రవారం నుంచి సినిమా షూటింగులు తిరిగి ప్రారంభం కానున్నాయి. వేతనాల పెంపు కోసం

మిగతా 2 లో..

## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

- విదేశాంగ మంత్రి జైశంకర్
- రష్యా కంపెనీలకు ఆహ్వానం
- ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించే యత్నం
- రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై జైశంకర్



న్యూఢిల్లీ, ఆగస్టు21(సాక్ష్యం): భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్..

మిగతా 3 లో..

## లైన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్

**చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా**

న్యూఢిల్లీ, ఆగస్టు21(సాక్ష్యం): ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు2025 ఎట్టకేలకు పార్లమెంట్‌లో పాసైంది. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు. విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్

మిగతా 2 లో..

## పార్లమెంట్ సమావేశాలు

# నిరవధిక వాయిదా

### బీహార్ సర్ వ్యవహారంతో చర్చలకు మంగళం

### విపక్షాల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం

న్యూఢిల్లీ,ఆగస్ట్21(సాక్ష్యం): పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. నెలరోజుల ఈ సమావేశాలు ఆరంభం నుంచి కీలకమైన చర్చలకు వీల్లేకుండా, అత్యంత కీలకమైన ప్రజా సమస్యల ప్రస్తావన లేకుండా ముగిశాయి. సెషన్ జులై 21న ఆరంభం అయింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సంబంధిత ఓటర్ల జాబితా సవరణల (సర్) అంశం ఆది నుంచి అంతం వరకూ వివాదాస్పదం అయింది. ఈ సర్ ప్రక్రియ ద్వారా పెద్ద ఎత్తున ఓట్లచోరీ జరిగిందని, దీనిపై ముందుగా చర్చ జరగాల్సిందే నని కాంగ్రెస్ సారథ్యంలో ఆప్ మినహా ఇతర పార్టీలు ఒక్కటిగా నిలిచి పట్టుపట్టాయి. అయితే ఎన్నికల సంఘం

మిగతా 2 లో..



## ఇంజనీరింగ్ ఫీజుల పెంపుపై కీలక నిర్ణయం

### అకౌంట్స్, ప్రమాణాల పరిశీలనకు ఆదేశం

హైదరాబాద్,ఆగస్ట్21(సాక్ష్యం): ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు– ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఫీజులు నిర్ధరించాలని నిర్ణయించింది. ఈమేరకు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నేషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాలను సైతం పరిగణనలోకి తీసుకోనున్నట్లు– ఉత్తర్వుల్లో పేర్కొంది.

మిగతా 2 లో..

## మాదాపూర్‌లో ఆక్రమిత స్థలంలో

# కట్టడాలు



## ఫిర్యాదుతో స్పందించి కూల్చివేసిన హైడ్రా

### సుమారు 400 కోట్ల విలువ భూమికి ముక్తి

హైదరాబాద్,ఆగస్ట్21(సాక్ష్యం): హైడ్రా దాడితో నగరంలో భారీ విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం నుండి బయటపడింది. ప్రజావాణజలో వచ్చిన ఫిర్యాదను ధృవకీరించి సకాలంలో స్పందించింది. దీంతో కోట్ల విఁలువైన ప్రభుత్వ భూమిని కాపాడగలిగారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మాదాపూర్ ప్రాంతంలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో పార్కులతో పాటు– రహదారులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. 22.20 ఎకరాల్లో సుమారు 100 ప్లాట్లతో అనుమతి పొందిన ఈ లేఔట్‌లో 4 పార్కులుండగా దాదాపు 8,500 గజాలుగా ఉన్న రెండు పార్కులు కబ్జాకు గురయ్యాయి. అలాగే 5 వేల గజాల మేర రోడ్డు కూడా కబ్జాకు గురైంది.

మిగతా 3 లో..

## జర్నలిస్టుల భూములపై సుప్రీం తుది తీర్పు

### గతంలో ఇచ్చిన తీర్పుపై రివ్యూ తిరస్కరణ

న్యూఢిల్లీ,ఆగస్ట్21(సాక్ష్యం): తెలంగాణలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టులో మరోసారి చుక్కెదురైంది. జిహెచ్ఎంసి పరిధిలో భూకేటాయింపుల్ని రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. ఎంపిలు, ఎంఎల్ఎలు, జర్నలిస్టు తదితర సొసైటీల తరపున ముకుల్ రోహత్గీ, సిద్దార్థ్ లూథ్రా సహా మొత్తం 8 మంది వాదించారు. 2008లో

మిగతా 2 లో..

## మేడారంలో 40కోట్లతో

# స్మృతివనం



### మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్21(సాక్ష్యం): మేడారం గ్రామంలో దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్లు– రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు తెలియ చేశారు. గురువారం సచివాలయంలో వారు మాట్లాడుతూ, వచ్చే జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందని

మిగతా 3 లో..

## సంపాదకీయం

### బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా ?

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

## త్వరగా తేల్చండి..



మొదటిపేజీ తరువాయి..

చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీశ్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్టుకి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హైకోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమెన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినెట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టేయాలని విజ్ఞప్తి చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన రెండు వేర్వేరు పిటిషన్లపై చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. కేసీఆర్, హరీశ్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఆర్యమ సుందరం, దామ శేషాద్రినాయుడు వాదనలు వినిపించారు. "కాళేశ్వరం కమిషన్ నివేదికను అడ్డంపెట్టుకుని మా ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యతిరేక ప్రచారం చేయాలని చూస్తున్నారు. నివేదిక కాపీ మాకు ఇవ్వకుండానే దానిపై సీఎం, మంత్రులు మీడి యా సమావేశం నిర్వహించడంతోపాటు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నివేదికను అదేరోజు మీడియా మొత్తానికి ఇచ్చేశారు. పత్రికల్లో పూర్తివివరాలు బహిర్గతమవడంతోపాటు దాదాపు 100 వెబ్‌సైట్లలో సమాచారం ఉంది. మేం కూడా ప్రభుత్వ వెబ్‌సైట్ నుంచే డౌన్‌లోడ్ చేసుకున్నాం. ప్రత్యేక రాష్ట్రం కోసం నా ప్రాణాలు పణంగా పెట్టాను. రాజకీయ నేతలకు పేరు ప్రఖ్యాతులు, కీర్తి ప్రతిష్ఠలు ముఖ్యం. వాటిపై దాడి చేసి, చెడుగా చిత్రీకరించేలా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు కూ డా నివేదికను అసెంబ్లీలో పెట్టి, విమర్శలు చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం. ఒక వ్యక్తి ప్రతిష్ఠ దెబ్బతినే విధంగా నివేదిక ఇవ్వాల్సి వస్తే కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ ప్రకారం నోటీసులిచ్చి.. సదరు వ్యక్తికి వాదనలు వినిపించుకునే అవకాశమివ్వడంతోపాటు సాక్షులను క్రాస్‌ఎగ్జామినేషన్ చేసే అవకాశమివ్వాలి. ప్రస్తుత కేసులో మమ్మల్ని సాక్షులుగా పిలిచి.. పూర్తి బాధ్యత మాదే అన్నట్లు నివేదిక ఇచ్చారు. కమిషన్ నివేదికలో మాకు వ్యతిరేకంగా ఉన్న విషయాలకు.. మమ్మల్ని అడిగిన వాటికి పొంతనే లేదు. ఎవరో ఇచ్చిన తప్పుడు సాక్ష్యాలకు మా వాదన వినకుం డా మమ్మల్ని ఎలా బాధ్యులను చేస్తారు? అలాంటి నివేదిక న్యాయసమీక్షకు నిలవదు. ఇందుకు సుప్రీంకోర్టు ఇచ్చిన 'లాల్‌కృష్ణ ఆడ్వాణీ', 'కిరణ్‌బేడీ', ఇదే హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన 'విజయభాస్కర్‌రెడ్డి' తీర్పులే ఉదాహరణ. ఆ నివేదికను కొట్టేయకపోతే మాకు తీవ్ర నష్టం జరుగుతుంది. నివేదికను అసెంబ్లీలో పెట్టకముందే మధ్యంతర ఉత్తర్వులివ్వాలి" అని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం, కాళేశ్వరం కమిషన్ తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి వాదనలు కొనసాగించారు. "కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. నివేదికను అసెంబ్లీ ముందుంచి, దానిపై పూర్తిస్థాయిలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పటివరకు కమిషన్ నివేదికను బయటపెట్టబోం. కమిషన్ నివేదిక 650 పేజీలు ఉన్నందున.. క్యాబినెట్‌కు సహాయం చేయడానికి ముగ్గురు అధికారులతో కమిటీ వేసి, దానిపై 60 పేజీల సంక్షిప్త నివేదిక తయారు చేశారు. అంతేతప్ప కమిషన్ నివేదికను బయటపెట్టలేదు. నివేదిక కాపీ ఇవ్వలేదని ఆరోపిస్తున్న పిటిషనర్లు ఇద్దరూ ఎమ్మెల్యేలే. వారిద్దరూ అసెంబ్లీకి వచ్చి పూర్తిస్థాయిలో చర్చించవచ్చు. పిటిషనర్లకు ఇచ్చింది సమన్లు కాదు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ సెక్షన్ 8బీ నోటీసులే. అది కేసీఆర్, హరీశ్‌కూ స్పష్టంగా తెలుసు. అందుకే అన్ని పత్రాలు అడిగారు. ఏయే పత్రాలు రికార్డుల్లోకి తీసుకోవాలో చెప్పారు. వారు పేర్కొన్న గత తీర్పులు ప్రస్తుత సందర్భానికి వర్తించవు. కమిషన్ నివేదిక అడ్వైజరీ లక్షణం కలిగి ఉండి మార్గదర్శనం చేస్తుంది. దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటారే తప్ప ఇప్పటికిప్పుడు ఏదో అవుతుందని తొందర అవసరం లేదు" అని తెలిపారు. వాదనల సందర్భంగా నివేదికలోని వివరాలు ఎక్క డి నుంచి వచ్చాయని కోర్టు ప్రశ్నించింది. పిటిషనర్ల న్యాయవాదులు సమాధానమిస్తూ.. ఈనెల 4న సర్కా రు మీడియా సమావేశం నిర్వహించి, విలేకరులకు నివేదిక ఇచ్చిందని తెలిపారు. తాము కూడా ప్రభుత్వ వెబ్‌సైట్ నుంచే డౌన్‌లోడ్ చేసుకున్నామని, కావాలంటే ఆన్‌లైన్‌లో చూడవచ్చన్నారు. ఏజీ వాదిస్తూ.. నివేదికను బయటపెట్టలేదని, అవి అధికారులు తయారుచేసిన సమ్మరీ అని పేర్కొన్నారు. నివేదికను నేరుగా అసెంబ్లీకి సమర్పిస్తామన్నారు. మరోవైపు పిటిషనర్లు సమర్పించిన కాపీల్లో స్పష్టత లేదని, కొన్ని పేజీలు కనిపించడం లేదని కోర్టు అసహనం వ్యక్తం చేసింది. స్పష్టంగా ఉండేలా కాపీలు ఇవ్వాలని ఆదేశిస్తూ.. విచారణను శుక్రవారానికి వాయిదావేసింది.

## లిపులేఖ్ ప్రాంతంపై నేపాల్ అభ్యంతరం

మొదటిపేజీ తరువాయి..

తెలిపింది.భారత్- చైనాల మధ్య వివాదాలు పరిష్కరించుకునే దిశగా ఇరుదేశాలు అడుగులు వేస్తున్న క్రమంలో లిపులేఖ్ ప్రాంతం మీదుగా వాణిజ్య సరిహద్దులను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. దీనిపై నేపాల్ అభ్యంతరం తెలిపింది. కాగా, భారత విదేశాంగ శాఖ దీనిపై స్పందిస్తూ ఈవిషయంలో నేపాల్ వాదనలు అసమగ్రంగా ఉన్నాయని స్పష్టంచేసింది. మహాకాళి నదికి తూర్పున ఉన్న లింపియాధుర, లిపులేఖ్, కాలాపాణిలు తమ దేశంలో భాగమని నేపాల్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లోక్ బహదూర్ ఛెత్రి పేర్కొన్నారు. తమ మ్యాప్‌లోను ఇదే స్పష్టమవుతుందని వాదించారు. ఇప్పటికే ఈవిషయాన్ని చైనా ప్రభుత్వానికి కూడా తెలియజేశామన్నారు. భారత్- నేపాల్‌ల మధ్య ఉన్న సరిహద్దు సమస్యను దౌత్యపరమైన చర్చలతో పరిష్కరించుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నేపాల్ వాదనలపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి జైశ్వాల్ తీవ్రంగా స్పందించారు. 'లిపులేఖ్ ద్వారా భారత్- చైనాల మధ్య సరిహద్దు వాణిజ్యం తిరిగి ప్రారంభించడంపై నేపాల్ అభ్యంతరం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈవిషయంలో మా వైఖరి స్థిరంగా, చాలా స్పష్టంగా ఉంది. లిపులేఖ్ ద్వారా మా వాణిజ్యం 1954లో ప్రారంభమై.. కొన్ని దశాబ్దాల పాటు- సాగింది. ఆ తర్వాత పలు కారణాల వల్ల ఇటీ-వల దానికి అంతరాయం కలిగింది. ఇప్పుడు తిరిగి దాన్ని ప్రారంభించాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నాయి' అని పేర్కొన్నారు. నేపాల్ ప్రాదేశిక వాదనలను సమర్థించలేమన్నారు. దాని వాదనలపై ఎలాంటి చరిత్రాత్మక ఆధారాలు లేవన్నారు. కృత్రిమంగా చేపట్టిన సరిహద్దు మార్పులను తాము అంగీకరించబోమని ఉద్ఘాటించారు. ఈ సమస్యను దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు.

వివాదాల పరిష్కారం కోసం చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లతో భేటీ- అయ్యారు. ఇరుదేశాల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్చలు జరిపారు. అనంతరం లిపులేఖ్, షిప్కి లా, నాథు లా మార్గాల ద్వారా వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించాలని, ఇందుకు ఇరుదేశాలు అంగీకరించాయంటూ ఓ ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు. లిపులేఖ్, కాలాపానీ, లింపుయాదురా ప్రాంతాలను తమ భూభాగాలుగా పేర్కొంటూ నేపాల్ 2020లో సరికొత్త మ్యాప్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. నాటి కేపీ శర్మ వోలీ ప్రభుత్వం దీనిపై తీర్మానం చేయడంతో పాటు-.. పార్లమెంటులో ఆమోదముద్ర కూడా వేసింది. అయితే భారత్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. నేపాల్ వాటిని బేఖాతరు చేసింది.

## రాష్ట్రాల ఆదాయం తగ్గకుండా చూడాలి: భట్టి

మొదటిపేజీ తరువాయి..

వసతుల ప్రాజెక్టులు దెబ్బతినే ప్రమాదం జరుగుతుందని తెలియజేశారు. దేశ ఆదాయ వృద్ధిలో రాష్ట్రాల కృషి గణనీయమని, జిఎస్టి రేట్ల సరళీకరణ, పన్ను భారం తగ్గించడం ఆహ్వానించదగినదే అని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జాతీయ ఆదాయం తగిన వాటా రావడం లేదని విమర్శించారు. పరిహార సెస్సు కొనసాగించి.. ఆదాయాన్ని పంచాలన్న భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా

మొదటిపేజీ తరువాయి..

వ్యవస్థాగత అంశం. పైగా దీనిపై విచారణ ఇప్పుడు కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ప్రస్తావన కుదరదని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఉభయ సభలు దాదాపుగా ప్రతి రోజు వాయిదా పడుతూ వచ్చాయి. సభ్యుల నినాదాలు, పరస్పర ఆరోపణల నడుమ చివరికి వాకౌట్ల మధ్యనే ప్రభుత్వం 14 బిల్లులను ప్రవేశపెట్టింది. వీటిలో 12 బిల్లులకు ఆమోదం దక్కింది. అత్యంత కీలమైన బిల్లులు కూడా ఆమోదం పొందాయి. దేశంలో ఆన్‌లైన్ గేమ్స్, సంబంధిత యాప్స్‌పై నిషేధ బిల్లు , సముద్ర జలాల రవాణా సంబంధిత బిల్లు ఆమోదం పొందాయి. రెండు సభలలోనూ సర్ ఎటు-వంటి చర్చకు వీలులేకుండా అజెండాలకు అడ్డం పడింది. గురువారం చివరి రోజున ఉదయం 11 గంటలకు ముందుగా లోక్‌సభ ఓ సారి సర్ అంశంపైనే వాయిదా పడింది. తరువాత 12 గంటకు కూడా ఇదే పరిస్థితి సాగింది. మధ్యాహ్నం తరువాత స్పీకర్ ఓం బిర్లా లాంఛనపూర్వకంగా ఈ సెషన్ ముగింపు ప్రసంగం చేసి తరువాత సభ నిరవధిక వాయిదా విషయాన్ని ప్రకటించారు. ఇక ఎగువసభ రాజ్యసభ కూడా చివరి రోజున కూడా సర్ వివాదంపై గందరగోళం నడుమ నిరవధికంగా వాయిదా పడింది. సభలో అంతకు ముందు గందరగోళం నడుమ ఎటు-వంటి చర్చ లేకుండానే ఆన్‌లైన్ గేమ్స్ నిషేధం బిల్లు ఆమోదం పొందింది. పలు కీలక విషయాలపై చర్చకు వీల్లేకుండా పోయిందని ఇది బాధాకరం అని రాజ్యసభ ఉపాధ్యక్షులు హరివంశ్ ఆవేదన వ్యక్తం చేశారు. సభ ఈ విధంగా సాగినందుకు బాధపడుతూ నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు- తెలిపారు. అయితే విపక్షాల తీరును స్పీకర్ ఓంబిర్లా తప్పు పట్టారు. చర్చలకు అవకాశం లేకుండా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు

## ఇంజనీరింగ్ ఫీజుల పెంపుపై కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

కాలేజీలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజీల్లో విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ ఎలా ఉన్నాయి అనే అంశాలపైనా దృష్టి సారించనుంది. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనలను ఏ మేరకు అమలు చేస్తున్నారనే అంశాలను సైతం పరిశీలించిన తర్వాతే కళాశాలల్లో ఫీజులను నిర్ధరించనున్నట్టు- ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## సినీ కార్మికుల సమ్మెకు తెర

మొదటిపేజీ తరువాయి..

సినీ కార్మికులు సమ్మెకు దిగడంతో టాలీవుడ్‌లో చిత్రీకరణలన్నీ నిలిచిపోయాయి. ఈ సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి చేసిన సూచన మేరకు ఫిల్మ్ ఛాంబర్, ఎఫ్‌డీసీ, కార్మిక శాఖ రంగంలోకి దిగాయి. నిర్మాతలు, ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరిగిన త్రైపాక్షిక చర్చలు ఫలించాయి. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, ఇరు పక్షాలు ఒకరి సమస్యలను ఒకరు అర్థం చేసుకున్నాయని, సమస్య పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం వివరాలను కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ వెల్లడించారు. కార్మికులు 30 శాతం వేతన పెంపు డిమాండ్ చేయగా, సుదీర్ఘ చర్చల తర్వాత 22.5 శాతం పెంపునకు ఇరువర్గాలు అంగీకరించాయని ఆయన వివరించారు. ఈ పెంపు మూడేళ్లలో దశలవారీగా అమలు కానుంది. రూ.2 వేల లోపు వేతనం ఉన్నవారికి మొదటి ఏడాది 15 శాతం, రెండో ఏడాది 2.5 శాతం, మూడో ఏడాది 5 శాతం చొప్పున పెంపు ఉంటుంది. అదేవిధంగా, రూ.2 వేల నుంచి రూ.5 వేల మధ్య వేతనం ఉన్నవారికి మొదటి ఏడాది 7.5 శాతం, రెండో ఏడాది 5 శాతం, మూడో ఏడాది 5 శాతం చొప్పున వేతనాలు పెరగనున్నాయి. ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తున్నామని, శుక్రవారం నుంచి కార్మికులందరూ విధులకు హాజరవుతారని ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులు ప్రకటించారు. పరిశ్రమ అభివృద్ధికి ఈ నిర్ణయం దోహదపడుతుందని, ముఖ్యమంత్రికి వారు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. తాజా ఒప్పందంతో టాలీవుడ్‌లో మళ్లీ సినిమా చిత్రీకరణలు ఊపందుకోనున్నాయి.



## ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్



మొదటిపేజీ తరువాయి..

నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ- ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్‌డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్‌డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషాపరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్‌ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్‌ఆర్‌సీపీ తాను ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు- ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు- తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు.

## లైన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్

మొదటిపేజీ తరువాయి..

గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

## జర్నలిస్టుల భూములపై సుప్రీం తుది తీర్పు

మొదటిపేజీ తరువాయి..

కేటాయింపులు జరిపి నిర్మాణాలు కూడా చేపట్టారని ఇప్పుడు వేరే చోటు-కు వెళ్లలేరంటూ వాదిం చారు. కరుణ, దయతో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగ స్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనాన్ని కోరారు. రూ.8 నుంచి 30 వేల జీతాలుండే జర్నలిస్టుల్ని రూ.2.5 లక్షలు (జీతాలు, అలవెన్సులు) పొందే ఎంపిలు, ఎంఎల్‌ఎలులు, ఐఎఎస్‌లతో సమానంగా చూస్తున్నారని వాదించారు. జర్నలిస్టులది ప్రత్యేక తరగతి అని, ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా పనిచేస్తారని కోర్టుకు విన్నవించారు. అయినా ధర్మాసనం పట్టించుకోలేదు.

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

మొదటిపేజీ తరువాయి..

రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు. ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించేందుకు రష్యా నుంచి చమురు కొనుగోలు సహా ఆయా చర్యలు తీసుకోవాలని కొన్నేళ్లుగా అమెరికా చెబుతోంది. మేం అగ్రరాజ్యం నుంచి కూడా చమురు కొనుగోలు చేస్తున్నాం. ఆ పరిమాణం కూడా పెరిగిందని జైశంకర్ తెలిపారు.ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న జైశంకర్.. ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్, ఫస్ట్ డిప్యూటీ- ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్ తదితరులతో భేటీ- అయ్యారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇరుదేశాలు నూతన మార్గాలు అన్వేషించి ముందుకుసాగాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా భారత్‌లోని కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన ఆయన.. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరచుకోవాలని పిలుపునిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపాలని అమెరికా ఒత్తిడి తెస్తున్న వేళ ఈ కీలక పర్యటన చేపట్టిన జైశంకర్.. ఇరుదేశాలు సృజనాత్మకంగా ముందుకు సాగాలన్నారు.రష్యా నుంచి పెద్దఎత్తున చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రష్యా నుంచి చమురు కొనుగోళ్ల వ్యవహారంలో అగ్రరాజ్యం చేస్తున్న వాదనలపై విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించేందుకు రష్యా నుంచి చమురు కొనుగోలు సహా అన్ని చర్యలు తీసుకోవాలని అమెరికా కొన్నేళ్లుగా చెబుతున్నట్లు- గుర్తుచేశారు. ఈ వ్యవహారంలో అగ్రరాజ్యం వాదనల వెనుక ఉన్న లాజిక్ విషయంలో గందరగోళంగా ఉన్నట్లు- చెప్పారు.రష్యా చమురును భారీగా కొనుగోలు చేస్తున్న దేశం భారత్ కాదు. చైనా ఆ పని చేస్తోంది. అదేవిధంగా ఎల్ఎన్‌జీని కూడా మేం ఎక్కువగా కొనుగోలు చేయడం లేదు. ఐరోపా సమాఖ్య పెద్దమొత్తంలో దిగుమతి చేసుకుంటోంది. 2022 తర్వాత రష్యాతో అత్యధిక వాణిజ్య వృద్ధి నమోదైన దేశం కూడా భారత్ కాదు. కొన్ని దక్షిణ దేశాలు ఈ జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు.

## భారత్‌తో వాణిజ్య సంబంధాలు మెరుగుపర్చుకోవాలి

### అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ

న్యూఢిల్లీ, ఆగస్టు21(సాక్ష్యం): భారత్‌తో వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకోవాలని అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ పేర్కొన్నారు. ఇండియాను స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలని ఆమె అన్నారు. న్యూస్‌వీక్ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా వస్తువులపై 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో నిక్కీ హేలీ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకున్నది. విదేశాంగ విధానంలో ట్రంప్ సర్కారు కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె అన్నారు. చైనాను అధిగమించే ఉద్దేశంలో.. భారత్‌తో వాణిజ్య రిలేషన్‌ను దెబ్బతీసుకోవద్దు అని ఆమె సూచించారు. రష్యా నుంచి ఇంధనం ఎగుమతి చేసుకుంటుందన్న ఆరోపణపై భారత్‌పై అదనపు సుంకాలు విధించేందుకు ట్రంప్ నిర్ణయించిన విషయం తెలిసిందే. భారత్‌తో వాణిజ్య బంధానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఆ దేశంతో సంబంధాలను పెంచుకోవాలని ఆమె తెలిపారు. ఆసియాలో చైనా ఆధిపత్యాన్ని ఢీకొడుతున్న భారత్‌పై ఆంక్షలు విధించడం వ్యూహాత్మక తప్పిదం అవుతుందని ఆమె అన్నారు. చైనాతో వాణిజ్య బంధాన్ని తెంపుకున్న సమయంలో.. అమెరికాకు ఇండియా కీలకం అవుతుందని హేలీ పేర్కొన్నారు.

## నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

### రెండు రాష్ట్రాల్లో 18వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

న్యూఢిల్లీ,ఆగస్ట్21(సాక్ష్యం): భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించ నున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ -ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా - సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ- ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు- బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార్ఖండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుందని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్బందర్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

## కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

హైదరాబాద్,ఆగస్ట్21(సాక్ష్యం): తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా..అంటూ కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని దర్డ్ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. అన్నారు. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..అని నిలదీసారు. మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటు-ంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే నువ్వు అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్.. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే దానిపై క్యాబినెట్ లో చర్చించాం.. అవినీతి చేయకుంటే ఢిల్లీ నుండి లాయర్లను తెప్పించి హైకోర్టుకు ఎందుకు వెళ్లారు.. మీ అవినీతి ప్రజల ముందు పెడతాం.. మీకు ఏ శిక్ష వేయాలో ప్రజలే నిర్ణయిస్తారు.. జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయికి నేను దిగజారలేదు.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీ- కి పోలేదు..నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను.. ఆయనకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం..

# మేడారంలో 40కోట్లతో స్మృతివనం

మొదటిపేజీ తరువాయి..



తెలిపారు. ఈసారి జాతరకు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ల వివిధ చరిత్ర వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- మంత్రి ధనసరి అనసూయ వెల్లడించారు.
13 వ శతాబ్దం నాటికి చెందిన మేడారం తల్లుల చరిత్ర, గిరిజన సంస్కృతిని తెలియ చేసే విధంగా ఈ స్మృతి వనం ఉంటు-ందని వివరించారు. మేడారంలో జంపన్న వాగు నుండి మేడారం గద్దెల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు ను విస్తరించి డివైడర్లు ఏర్పాటు- చేస్తున్నట్టు- చెప్పారు. దీనితో పాటు- అమ్మవార్ల గద్దెల చుట్టూ విస్తరణ, అభివృద్ధి పనులను ఆదివాసీ పూజారులతో చర్చించి చేపట్టనున్నట్టు- తెలిపారు. గత జాతర ఏర్పాట్లకు రూ.110 కోట్లు- కేటాయించగా ఈసారి జరిగే జాతరకు రూ.150 కోట్లు- కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ లు ధన్యవాదాలు తెలియ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ-సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేసిందని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,200 కోట్ల వ్యయంతో లక్షా 15 వేల 089 పనులను చేపడుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. దీనిలో 1630 అంగన్వాడీ భవనాలు, 3157 గ్రామపంచాయితీ భవనాలు, ఇంకుడు గుంతలు, టాయిలెట్లు- తదితర నిర్మాణాలను చేపడుతున్నట్టు- వివరించారు. ఈ పనులను ఆయా నియోజక వర్గాల్లో ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని మంత్రి వివరించారు.

## ఫ్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

బెల్లంపల్లి, ఆగస్టు21(సాక్ష్యం): మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇంట్లో జరిగే పంచాయితీ వల్ల ఆయన ఫ్రస్టేషన్‌ను బయట చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా..? ఆయన అహంకారమా? అనేది చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే తమ ముఖ్యమంత్రినా? ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ది దర్టీ మైండ్ అని.. ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్‌కు ఇంట్లో పంచాయితీ తట్టుకోలేక డైవర్ట్ చేయడం కోసం పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్‌ను సొంత చెల్లినే వ్యతిరేకిస్తోందని.. దాంతో ఆయన మైండ్ కరాబైందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్-బీజేపీ రాజకీయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. హెలికాప్టర్ వేసుకుని థర్డ్ ఫ్రంట్ అని తిరిగారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ దృష్టిలో ఫస్ట్ గ్రేడ్ అంటే ఏంటో? థర్డ్ గ్రేడ్ ఏంటో చెప్పాలన్నారు. కేటీఆర్ ముందు కవిత చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సమాధానం చెప్పాలని చురకలంటించారు. బీఆర్ఎస్ పార్టీ బండారం సెప్టెంబర్ 9న బయట పడుతుందన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తానా ఉందో లేదో ఆ రోజు తేలిపోతుందని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డకు మద్దతుగా నిలబడతావా? లేదా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ కృత్రిమ డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు.

# మాదాపూర్‌లో ఆక్రమిత స్థలంలో కట్టడాలు

మొదటిపేజీ తరువాయి..

వీటికి తోడు.. 300ల గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వెలిసిన హోటల్ షెడ్డును కూడా హైడ్రా తొలగించింది. ఇలా మొత్తం 16000 గజాల స్థలాన్ని హైడ్రా కబ్జా చెర నుంచి కాపాడింది. దీని విలువ సుమారు రూ.400 కోట్ల వరకు ఉంటుందని అంచనా. 1995లో అనుమతి పొందిన ఈ లేఔట్‌ను 2006లో ప్రభుత్వం రెగ్యులరైజ్ కూడా చేసింది. ఇదే అదనుగా ఈ లేఔట్ ప్రకారం జీహెచ్ఎంసీకి గిఫ్ట్ డీడ్ చేసిన పార్కులను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఔట్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీనిపై క్షేత్రస్థాయిలో విచారించిన హైడ్రా అధికారులు కబ్జాలు వాస్తవమే అని నిర్ధరించుకున్నారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు వాటిని గురువారం తొలగించారు. వెనువెంటనే పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడినట్టు- సూచిస్తూ బోర్డులు కూడా పెట్టారు. పార్కులు, ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు- చేశారు. కబ్జాకు పాల్పడ్డవారిపై పోలీసు కేసులు పెడుతున్నట్టు- హైడ్రా అధికారులు తెలిపారు. హైటెక్ సిటీ నుంచి కొండాపూర్ రహదారికి ఆనుకొని మెటల్ చార్మినార్‌కు ఎదురుగా సుమారు 300 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి.. అనుమతి లేకుండా హోటల్ నిర్మించి అద్దెలను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి పొందుతున్నాడని జూబ్లీ ఎన్‌క్లేవ్ ప్రతినిధులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే స్థలంలో భారీ ప్రకటనల హోర్డింగ్ కూడా పెట్టి రెండింటి ద్వారా నెలకు రూ.4 లక్షల వరకూ ఆదాయం పొందుతున్నాడని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో హోటల్‌ను నిర్మించి అద్దె వసూలు చేస్తున్న వైనంపై గతంలో జీహెచ్ఎంసీ నోటీసులు కూడా ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. 2006లో రెగ్యులరైజ్ అయిన లే ఔట్ అక్కడి ప్లాట్ యజమానులకు తెలియకుండా తర్వాత ఎలా రద్దవుతుందని వాపోయారు. యూఎల్‌సీ ల్యాండ్ అయితే ప్రభుత్వానికి చెందుతుందని.. మధ్యలో జైహింద్‌రెడ్డిది ఎలా అవుతుందని ఎన్‌క్లేవ్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆయనపై చాలావరకు ల్యాండ్ గ్రాబింగ్ కేసులున్నాయని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. దీంతో హైడ్రా గురువారం ఆక్రమణలను కూల్చివేసింది. అలాగే దీనిపై చర్యలకు కూడా ఉపక్రమించనుంది. హైడ్రా చర్యను లే ఔట్ యజమానులు అభినందించారు.

# సింహం సింగిల్‌గానే వస్తుంది

### మా పోటీ డీఎంకెతోనే
### బిజెపి తమిళనాడుకు చేసిందేమీ లేదు
### మధురై సభలో నటుడు విజయ్ సింహగర్జన

చెన్నై,ఆగస్ట్21(సాక్ష్యం): ఒక్కడినే వస్తా.. ఒక్కడినే పోరాడతా.. అడవిలో నక్కలు, తోడేళ్లు, జంతువులు ఎన్నో ఉంటాయి.. కానీ సింహం ఒంటరిగా ఉంటుంది.. ఒంటరిగా పోరాడుతుంది.. ఇది.. నటుడు, తమిళగ వెట్రి కజగం (టీ-వీకే) పార్టీ అధ్యక్షుడు విజయ్ భారీ బహిరంగ సభలో ఉద్రూతలూగించిన డైలాగ్. పార్టీ ఏర్పాటు- చేసిన తర్వాత పెట్టిన రెండో మహానాడులో విజయ్ స్పీచ్ కు సభ దద్ధరిల్లిపోయింది. వచ్చే ఎన్నికల్లో ఏదో చేసేలా ఉన్నాడు.. అనుకునేలా గురువారం ఏర్పాటు- చేసిన భారీ బహిరంగ సభ సాగింది. తమిళగ వెట్రి కజగం పార్టీ రెండో మహానాడు తమిళనాడు మధురై జిల్లాలో లక్షలాది జనసందోహం నడుమ జరిగింది. ఈ సభకు దాదాపు 4 లక్షల మంది అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ చేసిన స్టేట్ మెంట్స్ తమిళ రాజకీయాల్లో హీట్ పుట్టిస్తున్నాయి. తమకు బీజేపీ, డీఎంకే రెండూ శత్రువులేనని స్పష్టం చేశారు విజయ్. బీజేపీ ఐడియాలజీ పరంగా శత్రువైతే.. డీఎంకే రాజకీయ శత్రువు అని అన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే వస్తానని.. పొత్తు కోసం ప్రయత్నించే వారికి క్లారిటీ- ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పోటీ- డీఎంకేతోనేనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో తను ఏ నియోజకవర్గం నుంచి పోటీ- చేస్తారో ముందే ప్రకటించారు విజయ్. మధురై ఈస్ట్ అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగనున్నట్లు- అనౌన్స్ చేశారు. మధురై జిల్లాలో ఉన్న పది స్థానాల్లో ఎక్కణ్నుంచైనా పోటీ- చేస్తానని.. టీ-వీకే క్యాడర్ మిగతా 234 నియోజకవర్గాల్లో పోటీ- చేయాలని.. టీ-వీకే కు ఓటు- వేస్తే అది తనకు ఓటేసినట్లేనని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. డీఎంకే అధ్యక్షులు, సీఎం స్టాలిన్ పై విజయ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమిళనాడు ప్రజలను స్టాలిన్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇచ్చి మహిళలను, ప్రభుత్వ ఉద్యోగులను, ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. 2026 ఎన్నికల్లో డీఎంకేను గద్దె దించాలని కేడర్ కు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ, బీజేపీలపై విజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమిళనాడు ప్రజల అవసరాలను, కష్టాలను అర్థం చేసుకోవడంలో బీజేపీ విఫలమైందని అన్నారు. మరోవైపు ఏఐఏడీఎంకే పార్టీ ప్రస్తుత నాయకత్వం కారణంగా కేడర్ అసంతృప్తితో ఉందని మండిపడ్డారు. బీజేపీ కనుసన్నల్లో పార్టీని నడుపుతండటంతో కేడర్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఎంజీ రామచంద్రన్ ఏర్పాటు- చేసిన పార్టీ పరిస్థితి ఇలా కావడానికి కారణం ఆ పార్టీ నేతల అసమర్థతేనని విమర్శించారు. టీ-వీకే ప్రాధాన్యతలేంటో చెప్పారు
ఆ పార్టీ అధ్యక్షులు విజయ్. మహిళలు, బాలికలు, వృద్ధుల క్షేమమే తమ పార్టీ లక్ష్యమని అన్నారు. యువకులు, రైతులు, కూలీలు, మత్స్యకారులు, వయోవృద్ధులు.. ఇలా అందరి సంక్షేమం కోసం తాము అధికారంలోకి వస్తామని చెప్పారు.

## ఇండియా కూటమి తీరు దారుణం

న్యూఢిల్లీ,ఆగస్ట్21(సాక్ష్యం): లోక్ సభలో ఇండియా కూటమి వ్యవహరిస్తున్న తీరు దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగ సవరణను దేశమంతా స్వాగతిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకొస్తే కాంగ్రెస్ ఎందుకు బాధపడుతోందని ప్రశ్నించారు.


इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD

**హిమాయత్‌నగర్ బ్రాంచ్**
బ్రాంచ్ చిరునామా: పి బి నం 1010, 3-6-150, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029 ఫోన్ - 040 -23222203

**అనుబంధం- IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి)**

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనతో చదవబడిన, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు**

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా **శ్రీ టి గణేష్ కుమార్ (రుణగ్రహీత)** మరియు **శ్రీమతి టి రత్న కుమారి (సహ-రుణగ్రహీత)**కి తెలియజేయునది ఏమనగా శ్రీ టి గణేష్ కుమార్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి టి రత్న కుమారి (సహ-రుణగ్రహీత) చిరునామా:- ఇం.నం.4-5-227/AN కొత్త నం 4-5-227/SF/AN రెండవ అంతస్తు నారాయణ్ నాయక్ కాంప్లెక్స్ ప్రాంగణం నం 4-5-215 నుండి 4-5-218, సుల్తాన్ బజార్, హైదరాబాద్ 500095 వారి నుండి **ఇండియన్ బ్యాంక్, హిమాయత్ నగర్ బ్రాంచ్**, సెక్యూర్డ్ క్రెడిటర్ కు చెల్లించాల్సిన **రూ. 22,59,158.00/- (రూపాయలు ఇరవై రెండు లక్షల యాభై తొమ్మిది వేల నూట యాభై ఎనిమిది మాత్రమే)** 20/08/2025 నాటికి, 21/08/2025 నుండి మరిన్ని వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వ్యయాలను రాబట్టుకునేందుకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన క్రింద వివరించిన స్థిరాస్తిని, ఇండియన్ బ్యాంక్, హిమాయత్‌నగర్ బ్రాంచ్ యొక్క అధికృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటర్ తీసుకున్న **సింబాలిక్/భౌతిక** స్వాధీనంలో ఉన్న క్రింద వివరించిన స్థిరాస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితో ఉందో అది"** ప్రాతిపదికన **10/09/2025**న విక్రయించబడుతుంది.
**ఇ-వేలం పద్ధతి ద్వారా అమ్మకానికి తీసుకురావాలని ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:**

**ఆస్తి యొక్క వివరణాత్మక వివరణ:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్‌లోని సుల్తాన్ బజార్‌లో 1596 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతంతో సహా) అంతర్నిర్మిత వైశాల్యం కలిగిన రెండవ అంతస్తులోని ఫ్లాట్, 53.00 చదరపు గజాలు లేదా 44.31 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అనుపాతంగా విభజించబడని భూమితో పాటు, మున్సిపల్ నంబర్ 4-5-227/A, ప్రాంగణం నంబర్ 4-5-215 నుండి 218 & 227 నుండి 231 వరకు ఉన్న అన్ని సౌకర్యాలు, ఫిక్చర్లు & ఫిట్టింగ్‌లతో సహా. (ఒరిజినల్ సేల్ డీడ్ నం 3268/2012 తేదీ 15.11.2012) **ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: మెట్లు మరియు కారిడార్, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నం 4-5-216

| | |
|---|---|
| ప్రాపర్టీ మీద ఎన్‌కంబ్రెన్స్, ఏవైనా | డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, కాకినాడ ద్వారా అటాచ్‌మెంట్ |
| రిజర్వ్ ధర | రూ. 52.36 లక్షలు |
| ఇఎండి అమౌంట్ | రూ. 5.24 లక్షలు |
| బిడ్ ఇంక్రిమెంటల్ అమౌంట్ | రూ. 10000/- |
| ఇ-వేలం తేదీ మరియు సమయం | 10/09/2025 ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 5.00 గం॥లు |
| ప్రాపర్టీ ఐడి నం. | IDIBH00804 |

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://www.ebkray.in)ని సందర్శించాలి, సాంకేతిక సహాయం కోసం దయచేసి 8291220220కు కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం దయచేసి support.ebkray@psballiance.com కు ఇమెయిల్ చేయండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి సందర్శించండి: https://www.ebkray.in మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి PSB అలయన్స్ ప్రై. లిమిటెడ్, సంప్రదింపు నంబర్ 8291220220ను సంప్రదించండి. **https://www.ebkray.inతో వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం వెతుకుతున్నప్పుడు** పైన పేర్కొన్న **ఆస్తి ఐడి నంబర్‌ను** ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించడం జరుగుతుంది.

తేది: 21/08/2025
ప్రదేశం: హైదరాబాద్
**అధీకృత అధికారి**
**ఇండియన్ బ్యాంక్**
**సంప్రదించాల్సిన వ్యక్తి: 1. ఎ వాసుదేవ శాస్త్రి (అధీకృత అధికారి మరియు బ్రాంచ్ మేనేజర్, హిమాయత్ నగర్ బ్రాంచ్), మొబైల్: 97036345814/9014994365**



**ICICI Home Finance** | **కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా**

బ్రాంచ్ ఆఫీస్: 1వ అంతస్తు, యూనిట్ నంబర్ 5, శ్రీధర్స్ కృష్ణ టవర్స్, డి నెం. 26-15-27, FF 5-6 ఇస్కాన్ సిటీ, నెల్లూరు సిటీ-524004 బ్రాంచ్ ఆఫీస్: డి: నెం. 16-11-20/6/6/1/1, 1వ అంతస్తు, టీవీ టవర్ ఎదురుగా, మలక్‌పేట, ముసారాంబాగ్ మెట్రో స్టేషన్ దగ్గర, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500036. బ్రాంచ్ ఆఫీస్: డోర్ నంబర్ 23-8-156/A, 1వ అంతస్తు, ఆర్.ఆర్. ఎన్‌క్లేవ్, న్యూ బాలాజీ కాలనీ, ఎ.ఐ.ఆర్. బైపాస్ రోడ్, ఐసిఐసిఐ బ్యాంక్ పైన, తిరుపతి- 517502 బ్రాంచ్ ఆఫీస్: గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్- 500003 బ్రాంచ్ ఆఫీస్: నార్త్ సైడ్, 1వ అంతస్తు, ప్లాట్ నంబర్ A36, 2వ బ్లాక్, 76-1-4, లలిత భాస్కర్ ఎంటర్‌ప్రైజెస్, గాంధీ పురం-II, రాజమహేంద్రవరం, Ap- 533103 బ్రాంచ్ ఆఫీస్: సుప్రియ టవర్స్, మొదటి అంతస్తు, D. నం. 5-37-155, 4/15, బ్రాడిపేట్ గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522002.

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల విక్రయానికి నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | లక్కెపోగు బుజ్జి (రుణగ్రహీత) లక్కెపోగు రాజు (సహ-రుణగ్రహీత) Lan No. LHGTR00001395671 LHGTR00001400444 | నరసరావుపేట, గుంటూరు ఉప జిల్లా పరిధిలోని మలకలూరు గ్రామంలోని డి. నెం. 531లో నివాస గృహం. | రూ. 34,34,137.00/- ఆగస్టు 16, 2025 | రూ. 27,07,830/- / రూ.2,70,783/- | సెప్టెంబర్ 01, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 06, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 2. | గోపాలపురపుత్రినాధాచారి (రుణగ్రహీత) గోపాలపురపు కావ్య (సహ-రుణగ్రహీత) Lan No. LHVJW00001567575 LHVJW00001567581 | RCC రూఫ్డ్ హౌస్ డోర్ నెం 824-21, 8-134 అసిస్ట్ నెం. 1095, బ్లాక్ నెం 8, కొల్లిపర గ్రామ పంచాయితీ గుంటూరు జిల్లా గుంటూరు ఆంధ్ర ప్రదేశ్ 522303. | రూ.26,90,046.00/- ఆగస్టు 16, 2025 | రూ. 20,50,920/- / రూ. 2,05,092/- | సెప్టెంబర్ 01, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 06, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | గమిడి శివకాంత్ (రుణగ్రహీత) పిల్ల నీలిమా దేవి, గామిడి ఉమా దేవి (సహ-రుణగ్రహీత) Lan No. LHKKN00001349706 | డి నెం.3 2 34 ఎస్ నెం. 250 1 వార్డ్ నెం 3 పిఠాపురం రాజమండ్రి-533433. | రూ.22,74,047.00/- ఆగస్టు 16, 2025 | రూ. 25,19,910/- / రూ. 2,51,991/- | సెప్టెంబర్ 01, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 06, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 4. | గట్ల శ్రీధర్ (రుణగ్రహీత) గట్ల విజయ (సహ-రుణగ్రహీత) Lan No. LHSEC00001548075 | ఇంటి నెం.2-19, మేడిపల్లి గ్రామం మరియు మండలం, పీర్జాదిగూడ మునిసిపాలిటీ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ- 500047 | రూ. 90,58,804/- ఆగస్టు 16, 2025 | రూ. 1,04,41,652/- / రూ. 10,44,165/- | సెప్టెంబర్ 01, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 06, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 5. | డివిఎస్ ప్రసాద్ (రుణగ్రహీత) శివకుమార్ వెంకట దావులూరు, దావులూరు శ్రీలక్ష్మి, వీరేపల్లి ఉషా రాణి (సహ-రుణగ్రహీత) Lan No. LHNEL00001268254 NHNEL00001268253 | DNO 337 8 వార్డ్ నం. 15 వరద నగర్ నెల్లూరు- 524119 | రూ. 95,37,313/- ఆగస్టు 16, 2025 | రూ.1,90,63,350/- / రూ. 19,06,335/- | సెప్టెంబర్ 01, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 06, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 6. | కల్లూరు రమేష్ నాయుడు (రుణగ్రహీత) చేకూరి నళిని (సహ- రుణగ్రహీత) Lan No. LHTRU00001302062 LHTRU00001302063 | D.No 9-103/1, S.No 159/7 నడవళ్లూర్ గ్రామం, కమకంద్రిగ పంచాయతీ, రామచంద్రపురం మండలం, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్ 517504 | రూ. 51,71,100/- ఆగస్టు 16, 2025 | రూ. 60,49,080/- / రూ.6,04,908/- | సెప్టెంబర్ 01, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 06, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 7. | శ్రీధర్ రెడ్డి పరమత (రుణగ్రహీత) మోహనాంబ M (సహ-రుణగ్రహీత) Lan No. LHTRU00001289428 | పాత డి. నెం. 2-14 & కొత్త డి. నెం. 2-139, S. నం. 546/2, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి రోడ్, పీలేరు, చిత్తూరు-517897 | రూ. 51,25,315/- ఆగస్టు 16, 2025 | రూ. 54,14,708/- / రూ. 5,41,471/- | సెప్టెంబర్ 01, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 06, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 8. | షేక్ జీనాథ్ (రుణగ్రహీత) షేక్ రహమతుల్లా (సహ-రుణగ్రహీత) Lan No. LHSEC00001514107 LHSEC00001514440 | డి. నెం.4-93, కొత్త డి. నెం. -9-199/6/R12 మంఖాల్ గ్రామం మహేశ్వరం తుక్కుగూడ మున్సిపాలిటీ రంగారెడ్డి హైదరాబాద్ తెలంగాణ- 501323 | రూ. 47,54,307/- ఆగస్టు 16, 2025 | రూ. 49,80,722/- / రూ.4,98,072/- | సెప్టెంబర్ 01, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 06, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 9. | డి పూసలరావు (రుణగ్రహీత) డి వెంకట నాగమణి (సహ-రుణగ్రహీత) Lan No. LHRJY00001282376 LHRJY00001282378 | డి. నెం 3 8 6, రాజానగరం నుండి బూరుగుపూడి రోడ్ రాజానగరం గ్రామం గ్రామ పంచాయతీ రాజమండ్రి- 533107 | రూ. 65,06,660/- ఆగస్టు 16, 2025 | రూ.1,18,71,360/- / రూ. 11,87,136/- | సెప్టెంబర్ 01, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 06, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 10. | పిండా రవికాంత్ (రుణగ్రహీత) పి లీల సాయివర్ధని (సహ-రుణగ్రహీత) Lan No. LHDSK00001350305 | బొమ్మూరు గ్రామం మరియు గ్రామపంచాయతీ మహాత్మా గాంధీ రోడ్ రాజమండ్రి రూరల్, SRO - కడియం తూర్పు గోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ 533124 వద్ద ఆర్.ఎస్. నం. 46/4 అసెస్‌మెంట్ నంబర్: 2290, కొత్త D No. 102-5-165, పాత D No: 4-54 భవనం యొక్క యావత్తు. | రూ.79,93,129/- ఆగస్టు 16, 2025 | రూ. 87,77,970/- / రూ. 8,77,797/- | సెప్టెంబర్ 01, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 06, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 11 | జావేద్ బిన్ సలామ్ (రుణగ్రహీత) నజ్నీన్ బేగం (సహ రుణగ్రహీత) Lan No. LHDSK00001506644 LHDSK00001506646 | ఫ్లాట్ నెం. 201, 2వ అంతస్తు, ఎం జె టవర్, మున్సిపల్ డోర్ నెం. 8-15- 33/763 ఉన్న ఇల్లు, బ్లాక్ B, సర్వే నెం. 763/2, 134/20, శాస్త్రిపురం కాలనీ, మైలార్ దేవ్ పల్లి గ్రామం, GHMC, రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం- 500077. | రూ.30,78,144/- ఆగస్టు 16, 2025 | రూ. 25,27,200/- / రూ. 2,52,720/- | సెప్టెంబర్ 01, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 06, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 12 | బాలరాజు కోటంరాజు (రుణగ్రహీత) బాలరాజు వెంకట లక్ష్మి (సహ-రుణగ్రహీత) Lan No. LHGTR00001373619 | డోర్ నెం. 15-16-62 దగ్గర, డి.నెం. 160, ప్లాట్ నెం. 4, సాయి నగర్ కాలనీ, 4వ లేన్ అగతవరపాడు గ్రామం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు, జిల్లా, ఆంధ్రప్రదేశ్, గుంటూరు- 522001 | రూ.25,99,450.00/- ఆగస్టు 16, 2025 | రూ. 30,95,100/- / రూ. 3,09,510/- | సెప్టెంబర్ 16, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 23, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 22, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 13. | మాధవరావు షాడింబి (రుణగ్రహీత) సంపూర్ణ కోసూరి (సహ-రుణగ్రహీత) Lan No. LHGTR00001283770 | జియావుద్దీన్ నగర్ పక్కన రామాలయం గుంటూరు ఆంధ్రప్రదేశ్ - 531314 వద్ద డి. నెం. 15-18-95 దగ్గర ఉన్న డి. నెం. 549/B3 ప్లాట్ నెం. 402 యొక్క | రూ.22,52,440.00/- ఆగస్టు 16, 2025 | రూ. 25,31,700/- / రూ. 2,53,170/- | సెప్టెంబర్ 16, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 23, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 22, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 14. | సింహాద్రి వేణు (రుణగ్రహీత) సింహాద్రి కృష్ణవేణి (సహ- రుణగ్రహీత) Lan No. LHGTR00001356567 LHGTR00001365613 | నరసరావుపేట గుంటూరు ఆంధ్ర ప్రదేశ్ - 522601 వద్ద శ్రీ నిధి హెూమ్స్ వద్ద గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. 109, డి. నెం. 468/A-A యొక్క యావత్తు. | రూ.20,87,203.00/- ఆగస్టు 16, 2025 | రూ.32,94,000/- / రూ. 3,29,400/- | సెప్టెంబర్ 16, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 23, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 22, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు 06 సెప్టెంబర్, 2025, 22 సెప్టెంబర్, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి. కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో 06 సెప్టెంబర్, 2025, 22 సెప్టెంబర్, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ **(ఇ)** ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో 06 సెప్టెంబర్, 2025, 22 సెప్టెంబర్, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి. అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : ఆగస్టు 22, 2025
ప్రదేశం : గుంటూరు, రాజమండ్రి, మేడ్చల్ మల్కాజిగిరి, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, హైదరాబాద్, గోదావరి, రంగారెడ్డి
**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106

## సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం

హైదరాబాద్(సాక్ష్యం):
కేరళలోని తిరువనంతపురం లో మూడు రోజుల పాటు జరిగిన సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాల్లో "సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ జేఎఫ్ ఐ) ఆవిర్భావించింది. ఈ జాతీయ సంఘం అధ్యక్షుడిగా సందీప్ దీక్షిత్ (ఢిల్లీ), ఉపాధ్యక్షులుగా ఆనందం పులిపలుపుల (తెలంగాణ), సుహాసిని ప్రభుగోంకర్ (గోవా), డాక్టర్



టి.జనార్ధన్ (ఆంధ్ర ప్రదేశ్), చందర్ ప్రకాష్ భరద్వాజ్ (మధ్యప్రదేశ్), ప్రధాన కార్యదర్శిగా ఎన్ పీ చెకుట్టి (కేరళ), కార్యదర్శులుగా కె. శాంతకుమారి (కర్ణాటక), కన్న నందా (ఒడిశా), ఆర్. రంగరాజన్ (తమిళనాడు), జైపాల్ పరశురామ్ పాటిల్ (మహారాష్ట్ర),కోశాధికారిగా కె.పి.విజయకుమార్(కేరళ) కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా ఆర్ పీ సాంబసదాశివ రెడ్డి(కర్ణాటక),జార్జ్ కల్లివయలిల్ (ఢిల్లీ), ఎస్. సభానాయకన్ (పశ్చిమ బెంగాల్),రిమా శర్మ (అస్సాం),అభిజీత్ పాండే (బీహార్),అశ్వనీ కుమార్ (జమ్మూ కాశ్మీర్), ఉపేంద్ర సింగ్ రాథోడ్, (రాజస్థాన్), ప్రదీప్ ఫుటేల (ఉత్తరాఖండ్), సుమమా ఔసల్ (జార[illegible]ండ్),పి. పరమేశ్వర రావు(ఆంధ్ర ప్రదేశ్) తదితరులతో పాటు పలువురు నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ లో తెలంగాణ నుంచి వల్లాల జగన్, శ్రీనివాస రెడ్డి, సారంగపాణి,మహ్మద్ రఫీ లకు స్థానం లభించింది.

## నానో యూరియా తో పంట ఎదుగుదల: ఏవో పగిడిమర్రి గిరిబాబు

### నానో యూరియా ఘన రూపంలో ఉన్న యూరియాకి ప్రత్యామ్నాయం

### రైతులందరూ నానో యూరియా వాడాలి

చిట్యాల ఆగస్టు 21(సాక్ష్యం)
చిట్యాల మండలంలోని రైతులందరూ తమ ప్రధాన పంటలైన ప్రత్తి,వరి పంటలకు ఇప్పటికే అడుగు మందులు అయిన ఒక దఫా యూరియా





ఎరువులను వాడి ఉన్నారు.రెండవ దఫాగా రైతులందరూ నానో యూరియా వాడవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది నానో యూరియా ప్రయోజనాలు ఘన రూపంలో ఉన్న యూరియాకి ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వాడడం వలన ఉపయోగాలు ద్రవ రూపంలో ఉండడం వలన ఆకుల ద్వారా మొక్కలకు త్వరగా అందుతుంది తక్కువ మోతాదులో వాడిన ఎక్కువ ప్రభావం చూపుతుంది దీని వినియోగ సామర్థ్యం 80-90% ఉంటుంది,ముఖ్యంగా పర్యావరణ సహితంగా ఉంటూ నేల నీటి, వాయు కాలుష్యం కాకుండా ఉంటుంది నానో యూరియా ఒక్క బాటిల్ 500 ఎం ఎల్ 45 కేజీల బస్తా యూరియాతో సమానంగా నత్రజనిని అందిస్తుంది ఒక్క యూరియా బస్తా ధర 266.50/ కాగా అర లీటర్ నానో యూరియా ధర కేవలం రూ 225 మాత్రమే ఇది ఉపయోగించే విధానం ఒక లీటర్ నీటికి 2 నుంచి 4 మిల్లీలీటర్ల నానో యూరియా ను కలిపి పంట పెరుగుదల దశలో 1%-%2 సార్లు వాడితే మంచి ఫలితాలు వస్తాయి నానో యూరియా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం ఇచ్చే కొత్త తరహా ద్రవ ఎరువు ఇది ఫర్టిలైజర్ డీలర్ షాప్స్ లో లభ్యం అవుతుందని తెలిపారు.ఇంకా ఇతర సమాచారం కోసం రైతులు తమ దగ్గరలో ఉన్న రైతువేదికలోని వ్యవసాయ విస్తరణ అధికారులను కలవాల్సిందిగా చిట్యాల మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుమార్తె పుట్టినరోజు వేడుకలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డీ

మిర్యాలగూడ ఆగష్టు 21(సాక్ష్యం న్యూస్):
నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గల ఇందిరమ్మ కాలనీ లో పార్టీ సీనియర్ కార్యకర్త రేబెల్లి సైదులు కుమార్తె ప్రవళిక పుట్టినరోజు వేడుకలు పాల్గొన్న మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మరియు ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకట కృష్ణ పాల్గొని రెబల్ సైదులు కుమార్తెను ఆశీర్వదించారు వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఉన్నతమైన చదువులు చదివి మీ కుటుంబానికి అండగా ఉండాలి అన్నారు ఏ సందర్భంలోనైనా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండ దండలుగా ఉంటామన్నారు ఇట్టి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల శ్రీనివాసరెడ్డి ఒంటెద్దు లక్ష్మారెడ్డి కోతి ఉపేందర్ కప్పెర భూపతిరెడ్డి పసుపులేటి సైదులు ధీరవత్ నాగు నాయక్ పగిల్లా కాషాయ్య ప్రశాంత్ దోమలపల్లి సైదులు రాచురి బిక్షం పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలి

### -కేంద్ర ప్రభుత్వానికి సీనియర్ జర్నలిస్టుల ఫెడరేషన్ డిమాండ్

హైదరాబాద్(సాక్ష్యం):
దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు



చేయాలని సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ జే ఎఫ్ఐ) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కేరళలోని తిరవనంతపురంలో జరిగిన మూడు రోజుల సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాల్లో సీనియర్ జర్నలిస్టుల సమస్యలపై చర్చించిన తర్వాత పలు తీర్మానాలను ఆమోదించారు.ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల సీనియర్ జర్నలిస్టులతో ఏర్పడిన "సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా"(ఎస్ జే ఎఫ్ఐ) తీర్మానాలు చేసి ఆమోదించడం జరిగింది. దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టుల పరిస్థితి దుర్బలంగా,



అనిశ్చితంగా ఉందని, చాలా రాష్ట్రాల్లో,జర్నలిజం వృత్తి నుంచి పదవీ విరమణ చేసిన జర్నలిస్టులు వివిధ అనారోగ్యాలు, కుటుంబ ఆర్థిక భారాలు,ఒంటరితనం వంటి అనేక సమస్యల మధ్య తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. సరైన ఆదాయం లేకపోవడంతో ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడం సవాలుగా మారిందని, చాలా మంది విషయంలో స్వీయ,జీవిత భాగస్వామి వైద్య ఖర్చులు భరించలేనంత ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ తీవ్రమైన పరిస్థితిని చాలా అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని, అందువల్ల సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ మొదటి జాతీయ సమావేశం దేశవ్యాప్తంగా అర్హత కలిగిన సీనియర్ జర్నలిస్టులందరినీ కవర్ చేసే జాతీయ పెన్షన్ పథకాన్ని అత్యవసరంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. ప్రస్తుత తరం సీనియర్ జర్నలిస్టులు ఎటువంటి నిర్దిష్ట ఆదాయాన్ని సంపాదించనందున, పెన్షన్ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలని, భారత ప్రభుత్వం ప్రకటనల ద్వారా మీడియా సంస్థలకు భారీగా మద్దతు ఇస్తుందని,ప్రకటన చెల్లింపులో నిర్దిష్ట శాతాన్ని సంక్షేమ పథకానికి కేటాయించవచ్చని సమావేశం సూచించింది. వృత్తి నుండి పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు ప్రతిపాదిత జాతీయ పెన్షన్ పథకాన్ని దోహదపడేలా ప్రభుత్వం జర్నలిస్టు సంఘాలతో సంప్రదింపులు జరపాలని, సీనియర్ జర్నలిస్టులు నిర్ణయించి కోరితే తప్ప, ప్రతిపాదిత జాతీయ పెన్షన్ పథకం వివిధ రాష్ట్రాల్లో ప్రస్తుతం అమలులో ఉన్న పెన్షన్ పథకాలను అమలు చేయకూడదని సమావేశం అభిప్రాయపడింది. జాతీయ పెన్షన్ పథకంపై సంప్రదింపులు ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్ జే ఎఫ్ఐ, వివిధ వర్కింగ్ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది.
అదేవిధంగా సీనియర్ జర్నలిస్టుల వైద్య ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకొని వీరిని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ ఎస్)లో చేర్చాలని సమావేశం డిమాండ్ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు ఇతర విభాగాల వారికి ఇస్తున్న సబ్సిడీ ఆరోగ్య బీమా పథకంలో సీనియర్ జర్నలిస్టులను చేర్చాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టులు చాలా కాలంగా రైళ్లలో పొందుతున్న రాయితీ ప్రయాణ సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం 2020లో తొలగించిందని, దీని వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, రాయితీ ప్రయాణాన్ని వెంటనే పునరుద్ధరించాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించింది.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

**పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం**

**మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి**

**జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (సాక్ష్యం న్యూస్):
సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మరిపెడ పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. గురువారం మరిపెడ మండలం అనేపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ లో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఇంటి లోపల, బయట పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.
పగటి పూట కుట్టే దోమ వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని, ఈ దోమ మంచినీటి నిల్వల్లో వృద్ధి చెందుతుందన్నారు. దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఇంటి పరిసరాల ప్రాంతాల్లో ఉండే కుండీలు, కూలర్లలో, ఉపయోగంలేని వస్తువుల్లో నీటి నిల్వలను తొలగించాలన్నారు. పరిశు





భ్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో చాలా మంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదన్నారు. ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ, షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. నిత్యం వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని హితవు పలికారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఏఎన్ఎంలు కీర్తి, ఎంఎల్ హెచ్ పి సౌజన్య, సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర , హెల్త్ అసిస్టెంటెంట్లు నరసయ్య, సాంబయ్య,ఆశా కార్యకర్త పార్వతమ్మ,పుష్ప, భార్గవి,కైక,సునీత,విజయ లక్ష్మి,ధనలక్ష్మి,నసీమా, గ్రామ పెద్దలు,గ్రూప్ సభ్యులు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అవసరానికే యూరియా కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి ఆగస్ట్.21 సాక్ష్యం న్యూస్:
జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



కేసముద్రం మండలంలో ఫర్టిలైజర్ దుకాణాలను, పాలిటెక్నిక్, జిల్లా పరిషత్ ఉన్నత పతశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్ కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ నిలవలను రైతు వారీగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు. యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్, యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని యూరియా గురించి రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, రైతులు ప్రస్తుత అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని, జిల్లాలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. క్యూ రద్దీ కాకుండా.. ఉదయాన్నే షాప్ లను తెరవాలని...రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో సరిపడా యూరియా ఎప్పటికప్పుడు సరఫర అవుతోందని.. రైతులు ఆందోళన చెందాలిసిన అవసరం లేదన్నారు.
ఎవరైన కృత్రిమ కొరత సృష్టించాలని చేసిన, అధిక ధరలకు విక్రయించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన వివరాలు రిజిస్టర్లు అప్డేట్ గా ఉండాలని అన్నారు.
అనంతరం కేసముద్రం మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలను తనిఖీ చేసి కిచెన్ షెడ్, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన పరిశుభ్రమైన వేడి వేడి ఆహార పదార్థాలను వడ్డించాలని, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అన్నారు.
విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు టీచర్లు సులభమైన, అర్థవంతమైన పద్ధతిలో పాటాలు నేర్పాలని అన్నారు. డోర్నకల్ మండలం లోని శ్రీ బాలాజీ ఫెర్టిలైజర్ దుకాణాన్ని రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ తనిఖీ చేసి షాపులోని నిల్వలను, రైతులు కొన్న రశీదులను పరిశీలించారు. ఈ తనిఖీ లో సంబందిత వ్యవసాయ అధికారులు, తహసిల్దార్ లు కళాశాల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షనియామకం

ఆగస్టు 21 సాక్ష్యం న్యూస్, తొర్రూరు ప్రతినిధి:



భారతీయ జనతాపార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ప్రకటించారు.పాలకుర్తి నియోజకవర్గం బీజేపీ పార్టీ సంస్థాగతంగా జనగామ జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న తరుణంలో గురువారము జిల్లా కార్యవర్గంలో తొర్రూరు పట్టణానికి చెందిన మాజీ మండల అధ్యక్షులు పల్లె కుమార్ కు చోటు కల్పిస్తూ జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు.తొర్రూరు పట్టణానికి చెందిన పల్లె కుమార్ 2001నుండి ఏబీవీపి కార్యకర్తగా ప్రస్థానం ఆరంభించి,ఏబీవీపి తొర్రూరు పట్టణ ఉపాధ్యక్షులు గా,పట్టణ కార్యదర్శి గా, తొర్రూరు భాగ్ (డివిజన్ )కో కన్వీనర్ గా, కన్వీనర్ గా,ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా,వరంగల్ జిల్లా కో కన్వీనర్ గా, ఏబీవీపి జిల్లా కన్వీనర్ గా భాద్యతలు చేపట్టి అనేక విద్యార్థి ఉద్యమాలు నిర్వహించడం జరిగింది.తెలంగాణ మలిదశ ఉద్యమంలో వేలాది మంది విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఉద్యమం లో ముందుండి పోరాటం సాగించాడు.2014నుండి బీజేపీ కార్యకర్తగా ప్రస్థానం ఆరంభించి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా,2015నుండి2019వరకు బీజేపీ తొర్రూరు మండల అధ్యక్షులు గా,2019నుండి 2025వరకు బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అధ్యక్షులుగా భాద్యతలు విజయవంతంగా నిర్వర్తించి పార్టీ బలోపేతం కోసం క్రృషి చేస్తున్న క్రమంలో బీజేపీ అధిష్టానం తన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడు గా భాద్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా పల్లె కుమార్ మాట్లాడుతూ..తనపై నమ్మకం తో జిల్లా ఉపాధ్యక్షుడు గా భాద్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాం మోహన్ రెడ్డి,కేవీఎల్ఎన్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు ఆరుట్ల ధశమంత్ రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ..బీజేపి పార్టీ బలోపేతం కోసం అనునిత్యం కష్టపడి పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం క్రృషి చేస్తానని తెలియజేశారు.

## యూరియాపై కాంగ్రెస్ అసత్య ప్రచారం

ఖానాపురం( సాక్ష్యం న్యూస్ ) :
రాష్ట్రంలో ఉన్న యూరియా నిల్వలను రైతులకు అందుబాటులో ఉంచకుండా కృత్రిమ కొరత సృష్టించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్యం ఏంటో తెలపాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాధారపు అశోక్ డిమాండ్ చేశారు. గత నెల రోజులుగా మండల వ్యాప్తంగా రైతన్నలు నార్లు వేసుకుని పంటకు యూరియా అందించే దశకు వచ్చినప్పటికీ యూరియా అందుబాటులో ఉంచకుండా కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులపాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వంపైన బురద చల్లే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. మీకు చేతనైతే రాష్ట్రంలో ఉన్న యూరియా నిల్వలను రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. గత రబీలో తెలంగాణకు 9.87 లక్షల టన్నుల యూరియా అవసరముంటే కేంద్రం 12.47 లక్షల టన్నుల సరఫరా చేసింది.



అందులోనుంచి రాష్ట్రం 10.43 లక్షల టన్నులు అమ్మగా మరో 2.04 లక్షల టన్నులు ఓపెనింగ్ నిల్వగా ఉన్నది ఈ ఖరీఫ్ లో ఆగస్టు వరకు 8.30 లక్షల టన్నులకు 5.18లక్షల టన్నుల యూరియాను కేంద్రం సరఫరా చేసింది మొత్తం రాష్ట్రం వద్ద 7.22 లక్షల టన్నుల యూరియా అందుబాటులో ఉండగా ప్రభుత్వం ముందునుండే నిల్వ లేదని చెప్పడం సరికాదన్నారు. నిన్న కాక మొన్న కాంగ్రెస్ ఎంపీ లు రాష్ట్రానికి కేంద్రంపై ఒత్తిడి చేసి రాష్ట్రానికి యూరియా తీసుకు వచ్చామని ఇంతకు ముందే రాష్ట్రంలో ఉన్న యూరియా నిల్వలు చూపి గొప్పలు చెప్పుకోవడం శోచనీయం అని ఎద్దేవాచేశారు. మీకు చేతనైతే రాష్ట్రంలో ఉన్న యూరియా రైతులకు సరఫరా చేయండి అని ఆయన డిమాండ్ చేశారు.

## యూరియా అందుబాటులో లేకపోవడం రైతుకి తీవ్ర నష్టం

– కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్యం పాపిరెడ్డి



కోదాడ ఆగస్టు 21 (సాక్ష్యం) కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన యూరియాను తక్షణమే పంపాలని, యూరియా అందుబాటులో లేకపోవడం వలన రైతుకి తీవ్ర నష్టం కలుగుతుందని కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్యం పాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయంపై ప్రణాళిక లేకపోవడం దీని వలన రాష్ట్రాలకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్ర బిజెపి నాయకులు కేంద్ర పెద్దలతో మాట్లాడి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియను దిగుమతి చేసే విధంగా చూడాలని రైతుల పక్షాన కోరారు. యూరియా అందనీ పక్షంలో కౌలు రైతుల పక్షాన కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ధర్నాలు చేస్తామని తెలిపారు.

## కోదాడ రూరల్ సీఐగా ప్రతాప్ లింగం



కోదాడ ఆగస్టు 21 (సాక్ష్యం) కోదాడ రూరల్ సీఐగా ప్రతాప్ లింగం గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతం లో కోదాడ లో పనిచేస్తున్న రూరల్ సిఐ రజిత రెడ్డి ఐజి ఆఫీస్ కి ఏటాచ్ చేయడం తో ఏర్పడ్డ ఖాళీలో హైదరాబాద్ లో పని చేస్తున్న ప్రతాప్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా నూతన సీఐ ప్రతాప్ లింగం మాట్లాడుతూ కోదాడ రూరల్ సర్కిల్ లో అందరి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. నూతన సీఐగా ప్రతాప్ లింగం ఉద్యోగ బాధ్యతలు చేపట్టడం పట్ల సిఐ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికారు.

## ఈ ఏడాది గణపతి నవరాత్రులు తొమ్మిది రోజులే

– శ్రీ విష్ణు బోట్ల హరి ప్రసాద్ శర్మ (దేవి ఉపాసకులు త్రిశక్తి శాంభవి పీఠాధిపతులు)



కోదాడ ఆగస్టు 21( సాక్ష్యం) ఈ ఏడాది గణపతి నవరాత్రి పూజలు తొమ్మిది రోజులే నిర్వహించుకోవాలని శ్రీ విష్ణు బోట్ల హరి ప్రసాద్ శర్మ (దేవి ఉపాసకులు త్రిశక్తి శాంభవి పీఠాధిపతులు) అన్నారు. ఈ సంవత్సరం చంద్రగ్రహణం ఉన్నది కావున భక్తులందరూ దృష్టిలో పెట్టుకొని వినాయక మండపాలు నడిపేటువంటి వారందరూ కూడా తొమ్మిదో రోజు నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. 11వ,13వ రోజు నిమర్జనం చేస్తాం అనే భక్తులు గ్రహణం ఉన్నందున గణపతి పీఠాలు గ్రహణంకు ముందే ఉద్వాసన నిమర్జనం కార్యక్రమాలు చేసుకోవాలని గణపతి కమిటీ వారికి భక్తులకు తెలియజేశారు.

## సోమనాథ క్షేత్రంలో ఘనంగా మహా మృత్యుంజయ యాగం





చౌటుప్పల్ ఆగస్టు 21 (సాక్ష్యం) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో సోమనాథ క్షేత్రం నందు మాస శివరాత్రి సందర్భంగా అఖండ మహా మృత్యుంజయ యాగం ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క యాగంలో చౌటుప్పల్ మాజీ కౌన్సిలర్లు కామిశెట్టి శైలజ భాస్కర్, సంద గళ్ళ విజయ సతీష్ గౌడ్, పాల్గొన్నారు. అనంతరం వారు వెండి పాదుకులను సోమనాథ క్షేత్రం వారికి అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బడుగు మాణిక్యం, వేముల నరసింహ, గట్టు ప్రభాకర్, అప్పిడి రామ్ రెడ్డి, సోమనాథ్ క్షేత్ర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు బీరువాలు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్న బ్యాంక్ మేనేజర్



చౌటుప్పల్ ఆగస్టు 21 (సాక్ష్యం) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బిసి కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ ఆఫీస్ సహకారంతో చౌటుప్పల్ బ్రాంచ్ మేనేజర్ జే. స్వప్న, రెండు బీరువాలు, సౌండ్ బాక్సులను అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివకుమార్, హర్షవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు ప్రభావతి, దుర్గాబాయి పాల్గొన్నారు.

## నూతన షాపులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





చౌటుప్పల్ ఆగస్టు 21 (సాక్ష్యం) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో గురువారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వేద ఎలక్ట్రికల్ ఎంటర్ప్రైజెస్ షాపు, ఎస్ఆర్ మొబైల్ షాపును తమ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా ప్రారంభించిన షాపుల యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారుల మన్ననలు పొంది వ్యాపార రంగంలో బాగా రాణించాలని షాపుల యజమానులను ఆశీర్వదించారు. ఇట్టి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తో పాటు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడిలో పూజలు, అన్నదానం





కోదాడ ఆగస్టు 21 (సాక్ష్యం) కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, అర్చకుడు సాయి శర్మ, దాతలు కమదన యాదగిరిరావు, కమదన శ్రీ సరస్వతి, కమదన సాయి శరణ్య, కమదన శ్రీనివాసరావు, రంగారావు, శరభయ్య, భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలని నిరసన





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (సాక్ష్యం న్యూస్) వానాకాలం సీజన్లో రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని సీపీఎం మరిపెడ నాయకులు బాణాల రాజన్న డిమాండ్ చేశారు. మరిపెడ పట్టణంలోని బస్టాండ్ సెంటర్ ఆగ్రోస్ రైతు సెంటర్ వద్ద రైతుల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రం నుండి 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయిస్తే 6.60 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేశారు. 4,23 లక్షల టన్నుల యూరియా లోటు ఏర్పడిందని అన్నారు. వానాకాలం సీజన్ కొనసాగుతుందని, రైతులు నారుమళ్ళు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, రైతులకు అవసరమైన యూరియా, డి ఏ పి, పురుగు మందు, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచాలని కోరారు. యూరియాను రైతులకు అందించాలని కోరారు. యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీ ధరలకే యూరియా అమ్మకాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు తగ్గించుకోవాలని ప్రయత్నాలు చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకుని సబ్సిడీలను పెంచాలన్నరు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకన్న, పాపయ్య, వెంకటయ్య, నెహ్రూ, దశ్రు, మలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత





సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు హరితహారం కమిటీ ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మాకే నామ్పర్ అనే కార్యక్రమంలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు. పర్యావరణంలో సమతుల్యత ఉన్నప్పుడు జీవరాశి మనుగడకు ఎటువంటి ప్రమాదం రాదని, పర్యావరణంలో సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని, చెట్లు వాతావరణంలో కాలుష్యాన్ని తొలగించి జీవరాశి మనుగడకు తోడ్పడుతాయని తెలిపినారు. తారా కళాశాలలో వనమహోత్సవం లో భాగంగా చెట్లను నాటడమే కాకుండా, అంతకుముందు నాటిన చెట్లకు పాదులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపినారు. పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరిదని, దానికై మనం కృషి చేసినప్పుడే భవిష్యత్తు తరాల మనుగడ సాధ్యమవుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమములో ఎన్ఎస్ఈ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వాణి, డాక్టర్ సదయ కుమార్ ఇతర అధ్యాపక బృందము ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నివ్య హాస్పటల్‌ను ప్రారంభోత్సవం చేసిన చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్



చౌటుప్పల్ ఆగస్టు 21 (సాక్ష్యం) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పడిన నివ్య హాస్పటల్ ను గురువారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ గౌడ్, మహమ్మద్ గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, పాక చిరంజీవి, రాచకొండ భార్గవ్, మందుల శ్రీశైలం, జై కేసారం గ్రామ మాజీ సర్పంచ్ కొర్పురి సైదులు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాధగోని శేఖర్ గౌడ్, మహమ్మద్ రఫీ, గోపగోని మహేష్ యాదవ్,తొర్పునూరి రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు

– శ్రీశ్రీశ్రీ మాడివాల మాచి దేవుడి బోనాలు



చిట్యాల ఆగస్టు 21(సాక్ష్యం) చిట్యాల మండలం నేరడ గ్రామంలో సోమవారం నాడు మాడివాల మాచిదేవుడి బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని రజక సంఘం ఆధ్వర్యంలో డప్పు చప్పులతో గ్రామంలో వీధి వీధిన తిరుగుతూ స్వామి వారి బోనాల కన్నుల పండుగగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు మహిళలు యువతులు అందంగా అలంకరించిన బోనాలను డప్పు చప్పులతో యువకుల నృత్యాలతో శ్రీశ్రీశ్రీ మాడివాల మాచిదేవుడి స్వామికి బోనాలు సమర్పించి పూజా కార్యక్రమం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో యువకుల చేరికలు




బోయిన్పల్లి ఆగస్టు 21 (సాక్ష్యం న్యూస్) మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికల కార్యక్రమాని నిర్వహించారు. నేరేడ్మెట్ జేజే నగర్‌కు చెందిన సాయి విజయ్, మధు రాకేష్, ప్రవీణ్ కుమార్, సన్నీ, నాని, కిట్టు మరి కొందరుయువకులు ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ లో చేరిన యువకులకు ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో కొత్తగా చేరిన యువతతో ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడ్మెట్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సర్వే నరేష్, నవీన్ రాజు, మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్, విక్రమ్ గౌడ్,రమేష్, రాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి ఆగస్టు 21 (సాక్ష్యం న్యూస్) మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో మౌలాలి డివిజన్ కు చెందిన షేక్ రషీద్ కు 36,000/%-% వేల రూపాయల చెక్, షేక్ కైరునిస కు 38,000/%-% వేల రూపాయల చెక్కలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబం మైనంపల్లి హనుమంతరావుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మల్కాజ్గిరి ఇన్చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి, 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, సీనియర్ నాయకులు వెంకన్న, చింకు శ్రీనివాస్ , హమీద్, చందు , సలీం, అజయ్, షకీల్, నరసింహ, భాగ్యరాణి, ఆఫ్రూజ్, ఎల్లం, నర్సింగ్ రావు ,బీమ్ రాజ్, కుమార్, యూసుఫ్ బాయ్, భాను, నాని, నవీన్, అరవింద్, రమేష్, భరత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ స్నాతకోత్సవంలో పట్టా పొందిన డాక్టర్ రుక్సానా





ఖానాపురం ఆగష్టు21(సాక్ష్యం న్యూస్ ) : ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ఈ నెల 19 వ తేదీన జరిగిన 84 వ స్నాతకోత్సవంలో వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన డాక్టర్ రుక్సానా మొహమ్మద్ వాణిజ్య శాస్త్ర విభాగం లో పీఎచ్డీ అవార్డు ఓయు కులపతి, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ, భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం చైర్మన్ డాక్టర్ నారాయణన్ మరియు ఓయు ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ చేతుల మీదగా అందుకున్నారు. డాక్టర్ రుక్సానా మొహమ్మద్ నర్సంపేట డిగ్రీ కళాశాలలో డిగ్రీ చేసి, ఉస్మానియా యూనివర్సిటీ కళాశాలలో పీజీ పూర్తి చేసి, జాతీయ అర్హత పరీక్ష లో అర్హత సాధించారు. తదనంతరం యూనివర్సిటీ అత్యున్నత స్థాయి పిహెచ్ డీ పూర్తిచేశారు. ఆమె చిన్ననాటి నుండి చదువుల్లో అనేక అవార్డులు రివార్డులు అందుకోవడంతో పాటు చిత్రలేఖనం, కవిత్వాల రచనలో కూడా రాణిస్తున్నారు. తనలాంటి విద్యార్థులకు మార్గదర్శనం చేయాలనే లక్ష్యంతో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా 2013 లో నాటి ఏపీపీఎస్సీ రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నియమితులయ్యారు తదనంతర బదిలీ ప్రక్రియలో ప్రస్తుతం భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె అత్యున్నతమైన విద్యను అభ్యసించి విశ్వ విద్యాలయ స్థాయిలో మంచి గుర్తింపు పొందటం పట్ల గ్రామంలోని ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

**మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం**
**రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో అభివృద్ధి**
**పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు**
**డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీ**
**మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం'గా మార్పు**
**వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ...నాలా చట్టానికి ఆమోదం**
**కేబినెట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి**

అమరావతి,ఆగస్ట్21(సాక్ష్యం): మంత్రివర్గ సమావేశంలో మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. 51వ సీఆర్‌డీఏ సమావేశం ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలిపింది. చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోద ముద్ర వేసింది. సీఆర్‌డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికార భాషా సంఘం పేరును 'మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం'గా మార్పునకు ఆమోదం తెలిపింది.జలవనరులశాఖ పనులకు సంబంధించి మరో 11 అంశాలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మంత్రివర్గం.. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీకి ఆమోదం తెలపగా.. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణకు ఆమోదం తెలిపింది కేబినెట్.. 51వ సీఆర్‌డీఏ సమావేశం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. సీఆర్‌డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం లభించగా.. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం తెలిపింది..కేబినెట్ నిర్ణయాలను మీడియాకు మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ.. 4.0 ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది అన్నారు.. వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి.. చెత్త నుంచి సంపద సృష్టికి సంబంధించిన పాలసీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు.. పర్యావరణాన్ని కాపాడుకునే ఉద్దేశంతో వ్యర్థాలని రీసైక్లింగ్ కి వాడుకునే విధంగా చెత్త నుంచి సంపదని సృష్టించే విధంగా మంత్రివర్గం ఆమోదించిందని జరిగిందని.. దీని ద్వారా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ఉపయోగపడ నుందని వెల్లడించారు.. టూరిజం అభివృద్ధిలో భాగంగా భూ కేటాయింపులకి కేబినెట్ ఆమోదం తెలిపిందని.. వీటి ద్వారా యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. ఇక, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాల కోసం మార్పు చేసే నాలా చట్టాన్ని రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.. భూ మార్పిడి ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆ ప్రాంత అభివృద్ధికి వినియోగించాలి... గుంటూరులోని మున్సిపల్ భూమిని టిడిపి పార్టీ కార్యాలయానికి 33 సంవత్సరాలు లీజుకు ఇవ్వడానికి, ఎకరానికి 1000 రూపాయల చొప్పున దీన్ని 99 సంవత్సరాలు పాటు పొడిగించుకునే వెసులుబాటు- కల్పిస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.. 44 ప్యాకేజ్ ప్రకారం అమరావతిలో పనులనే బిడ్లర్ కు ఇవ్వటం కోసం ఆమోదం లభించింది.. అమరావతి రాజధాని చుట్టూ ఉన్న 25 గ్రామాల పరిధిలో రాజధాని తో సమానంగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం ఆమోదం లభించారు.



## నాలా సవరణ నిధులు ఇక పంచాయితీలకే

### పవన్ సూచనకు సిఎం చంద్రబాబు ఆమోదం

అమరావతి,ఆగస్ట్21(సాక్ష్యం): ఏపీ మంత్రివర్గ భేటీలో నాలా చట్టసవరణపై డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్ కీలక సూచన చేశారు. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్చేటపుడు లభించే ఆదాయం పంచాయితీలకు అందేలా చూడాలని సూచించారు. తద్వారా పంచాయతీలు బలోపేతం అవుతాయన్నారు. దీనిపై స్పందించిన సీఎం చంద్రబాబు.. మంచి సూచన చేశారని పవన్‌ను కితాబిచ్చారు. ఈ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థుల దుర్మరణం

రాజంపేట,ఆగస్ట్21(సాక్ష్యం): అన్నమయ్య జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. రాజంపేట మండలం బాలరాజుపల్లిలో ఈతకు వెళ్లి ముగ్గురు ఎంబీఏ విద్యార్థులు మృతిచెందారు. ఊబిలో చిక్కుకుని చనిపోయారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎగువన కురిసిన వర్షాలతో బాలరాజుపల్లి సమీపంలోని చెయ్యేరు నదిలోకి వరదనీరు చేరింది. నదిలో ఈత కొట్టేందుకు అన్నమాచార్య యూనివర్సిటీ-కి చెందిన 8 మంది ఎంబీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వెళ్లారు. మృతులను రాజంపేటకు చెందిన దిలీప్ మణికుమార్ (22), ఒంటిమిట్టకు చెందిన కొత్తూరు చంద్రశేఖర్‌రెడ్డి (22), పోరుమామిళ్లకు చెందిన పి.కేశవ (22)గా గుర్తించారు.

## లిక్కర్ కేసులో కీలక పరిణామం

### రాజ్ కసిరెడ్డి ఆస్తులు సీజ్

అమరావతి,ఆగస్ట్21(సాక్ష్యం): లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి చెందిన మరిన్ని విలువైన ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ కేసులో కెసిరెడ్డి సహా పలువురు నిందితుల, పలు సంస్థలకు చెందిన రూ.62 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు జీవోల ద్వారా ఇప్పటికే అనుమతులు ఇచ్చింది. తాజాగా.. మరో రూ.13 కోట్లకు పైగా విలువ చేసే ఆస్తులు, బ్యాంకు ఖాతాలను జప్తు చేసేందుకు సిఐడికి అనుమతులు జారీ చేసింది. వైకాపా హయాంలో అక్రమ మద్యం అమ్మకాలతో వచ్చిన ముడుపుల ద్వారా పలు చోట్ల తన కుటుం-బ సభ్యులు, బంధువుల పేరిట రూ.కోట్ల విలువ చేసే ఆస్తులు కొనుగోలు చేసినట్లు- సిఐడీ విచారణలో తేలింది. వీటిని సీజ్ చేసేందుకు అనుమతించాలని సిఐడీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరడంతో అనుమతి మంజూరు చేసింది. అక్రమ మద్యం వ్యాపారం నుంచి సంపాదించిన మొత్తం రాజ్ కెసిరెడ్డి పేరిట తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దామెరపల్లి, మాచన్ పల్లి గ్రామాల పరిధిలోని పలు సర్వే నెంబర్లలో రూ.కోట్ల విలువ చేసే 27.06 ఎకరాల భూమి కొనుగోలు చేసినట్లు- దాక్యుమెంట్లతో సహా సిఐడీ ఆధారాలు సేకరించింది. వివిధ ప్రాంతాల్లో కూడబెట్టిన ఆస్తుల విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ. 13 కోట్లు- కాగా.. మార్కెట్ విలువ ప్రకారం రూ.వంద కోట్ల పైనే ఉంటుందని సిఐడీ వర్గాలు చెబుతున్నాయి. ఆస్తుల సీజ్‌కు ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆస్తులు అటాచ్‌మెంట్ చేయాలని కోరుతూ విజయవాడలోని స్పెషల్ ఏసీబీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి ముందు సిట్ అధికారులు పిటిషన్ వేయనున్నారు. కోర్టు తగిన విచారణ జరిపిన అనంతరం ఆస్తుల అటాచ్ మెంట్‌కు ఆదేశాలు జారీ చేసే అవకాశాలున్నాయి.

## అందుకే ఆయన విశ్వంభరుడు

### అన్న చిరుకు పవన్ జన్మదిన శుభాకాంక్షలు

అమరావతి,ఆగస్ట్21(సాక్ష్యం): అన్నింటినీ భరించే శక్తి తన సోదరుడు, నటు-డు చిరంజీవి (ఈదరశి౹-ఎ) సొంతమని, అందుకే ఆయన విశ్వంభరుడు అని ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



విజయాన్ని వినమ్రతతో, అపజయాన్ని సవాలుగా స్వీకరించే పట్టుదల ఆయనస్సుంచే నేర్చుకున్నానని తెలిపారు. శుక్రవారం చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. చిరంజీవిగా ప్రేక్షకులను రంజింపచేసి ధ్రువ తారగా వెలుగొందుతున్న మా అన్నయ్యకు ప్రేమ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన తమ్ముడిగా పుట్టడం అదృష్టమైతే.. ఆయన కష్టాన్ని చిన్నప్పటి నుంచి చూస్తూ పెరగడం ఒక గొప్ప అనుభవం. వెల కట్టలేని జీవిత పాఠం. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన చిరంజీవి ఒక అసాధారణ వ్యక్తిగా విజయాలు సాధించి ఎల్లలు దాటి కీర్తిప్రతిష్టలు సాధించడం నాకే కాదు.. నాలాంటి ఎందరికో స్ఫూర్తి. చిరంజీవి కీర్తికి పొంగిపోలేదు, విమర్శలకు కుంగిపోనూ లేదు. పిత్స సమానుడైన అన్నయ్యకు, మాతృ సమానురాలైన వదినకు భగవంతుడు సంపూర్ణ ఆయుష్షును కూడిన ఆరోగ్య సంపదను ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నా అని పవన్ పేర్కొన్నారు. ఈ మేరకు జనసేన పార్టీ తమ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. ఫొటోలు షేర్ చేసింది. చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని 'విశ్వంభర' టీమ్ అభిమానులకు కానుక ఇచ్చింది. ఆ మూవీ గ్లింప్స్‌ను తాజాగా రిలీజ్ చేసింది. వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ సోషియో ఫాంటసీ చిత్రం వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు, 'మెగా 157' (వర్కింగ్ -టైటిల్) పేరును శుక్రవారం ప్రకటించనున్నారు. ప్రత్యేక వీడియో రానుంది. దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న చిత్రమిది.

## పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన

### ఏపీఎం టెర్మినల్స్ సంస్థతోప్రభుత్వం ఒప్పందం

అమరావతి,ఆగస్ట్21(సాక్ష్యం): ఏపీలోని పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ఏపీఎం టెర్మినల్స్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం కుదుర్చుకుంది. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టుల నిర్వహణను ఏపీఎం టెర్మినల్స్ సంస్థ చేపట్టనుంది. ఓడరేవుల్లో ఆధునిక -టెర్మినల్స్ ఏర్పాటు-, కార్గో హ్యాండ్లింగ్ వ్యవస్థలను ఏపీఎం -టెర్మినల్స్ సంస్థ ఏర్పాటు- చేయనుంది. రూ.9 వేల కోట్లతో ఏపీలోని పోర్టుల్లో కార్గో హ్యాండ్లింగ్‌తో సహా ఆధునిక టెర్మినల్స్‌ను ఏపీఎం టెర్మినల్స్ ఏర్పాటు చేయనుంది. ఏపీఎం టెర్మినల్స్ ద్వారా 10 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## ఎమ్మెల్యేల తీరుపై చంద్రబాబు ఆగ్రహం

### అడ్డగోలుగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరిక

### ఎమ్మెల్యేలతో మాట్లాడే బాధ్యత మంత్రులకు అప్పగింత

అమరావతి,ఆగస్ట్21(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు గట్టి వార్నింగ్ ఇచ్చారు. నేతలు ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేలే అడ్డగోలుగా వ్యవహరిస్తే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో క్రిమినల్ మాఫియా ఒకటి తయారైందని ధ్వజమెత్తారు. వీళ్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు వారి పరిధిలోని ఎమ్మెల్యేలను పిలిపించి వెంటనే మాట్లాడాలని సూచించారు సీఎం చంద్రబాబు. ఉదయం కేబినెట్ సమావేశానికి ముందు సీఎం నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో మంత్రులు పాల్గొన్నారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో కూడా పలు జాగ్రత్తలను మంత్రి లోకేష్ సూచించారు. ఏడుగురు ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విషయం మంత్రుల లోకేష్ దగ్గర ప్రస్తావించారు. ఇలా రోడ్డు మీద పడి దాడి చేయడం ఏమిటని లోకేష్ ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు కూడా చాలా సీరియస్‌గా ఉన్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం బాగా జనంలోకి వెళ్లాయని తెలిపారు .పులివెందుల మనం గెలిచిన విషయం కూడా ప్రజల్లోకి వెళ్లింది.. కానీ ఈ సమయంలో ఎమ్మెల్యేలు ఇలా చేస్తే అది ఎక్కువగా జనంలోకి వెళ్తుందని పేర్కొన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేలు అందరినీ కట్టడి చేయాలని లోకేష్ చెప్పుకొచ్చారు. వీరిని కట్టడి చేయాల్సిన బాధ్యత ఇన్‌చార్జ్ మంత్రులదేనని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. లేడీ డాన్ విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పెరోల్ ఇచ్చే విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనితకి దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు పెరోల్ కోసం సిఫార్సు చేసిన విషయాన్ని లోకేష్ ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే సునీల్ పేరును లోకేష్ ప్రస్తావించారు. అందుకనే ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఈ నెల 23వ తేదీన మంత్రులు, కొంతమంది ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ- అవుతారని వెల్లడించారు. జిల్లా పార్టీ కమిటీ-లు, ఇతర కమిటీ-ల నియామకంపై ఈ భేటీలో చర్చిస్తారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## రెవెన్యూ శాఖకు రెండు విభాగాల్లో స్కోచ్ అవార్డులు

### ఢిల్లీలో వచ్చేనెల 20న ప్రదానం

అమరావతి,ఆగస్ట్21(సాక్ష్యం): ఏపీ రెవెన్యూ శాఖ రెండు విభాగాల్లో 2025 ఏడాదికి గాను ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులను కైవసం చేసుకుంది. ఆన్ లైన్ కోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్, రీసర్వే 2.0కు అవార్డులు లభించాయి. వచ్చే నెల 20 వ తారీఖున ఢిల్లీలో జరిగే ప్రతిష్టాత్మక స్కోచ్ సమ్మిట్ లో అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంది. ఏపీ రెవెన్యూ శాఖకు జాతీయ స్థాయిలో గౌరవం దక్కడం సంతోషాన్ని కలిగించిందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన రెవెన్యూ శాఖను తిరిగి బలోపేతం చేసే దిశగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో అమలు చేసిన విధానాల సంస్కరణల ఫలితంగా ఈ 2 స్కోచ్ అవార్డులు దక్కాయి అనడంలో సందేహం లేదన్నారు. గత 14 నెలలుగా రెవెన్యూ శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. క్యూఊ-ఆ (ఆన్‌లైన్ కోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)ను ప్రారంభించి రెవెన్యూ కోర్టు వ్యవహారాలను డిజిటలైజ్ చేసి కేసుల పరిష్కారంలో పారదర్శకత, వేగం పెంచామన్నారు. రెవెన్యూ కోర్టుల్లో కేసుల పెండెన్సీని తగ్గించామన్నారు. పౌరులకు సులభమైన యాక్సెస్ కల్పించామన్నారు. ఈ సిస్టమ్ కారణంగా అధికారుల సమయ పాలనలో బాధ్యత పెరిగిందన్నారు. పౌరులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గిందన్నారు. రాష్ట్ర స్థాయి పాలసీ మానిటరింగ్ కు విశ్లేషణాత్మక డేటా లభ్యమౌతుందన్నారు. ముఖ్యంగా గత వైకాపా హయాంలో తప్పులతడకగా జరిగిన రీసర్వే 1.0 ద్వారా తలెత్తిన భూవివాదాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు . రీ సర్వే జరిగిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించగా 2 లక్షల 80 వేల అర్జీలు వచ్చాయన్నారు. వాటన్నింటినీ పరిష్కరించామన్నారు. రీ సర్వే 2.0లో ఎటు-వంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని గత ప్రభుత్వంలో జరిగిన తప్పులకు ఆస్కారం లేకుండా పక్కా ప్రణాళికా యుతంగా రీ సర్వేను చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి ఒక్కో బ్లాక్ లో 200 నుండి 250 ఎకరాల వరకు రీ సర్వే చేస్తున్నామన్నారు. ఒక్కో బ్లాక్ కు ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్వో, ఒక వీఆర్ ఏను ఇచ్చామని, ఆ బ్లాక్ లో ఉన్న రైతులందరితో కలిపి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు- చేశామని చెప్పారు. రోజుకు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేస్తున్నామని, సర్వే చేసే ముందు అందరికీ నోటీ-సులు ఇచ్చి వారికి ముందుగానే సమాచారం ఇస్తున్నామని తెలిపారు. రీ సర్వే 2.0ను 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. రెవెన్యూ పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉత్తమ విధానాలకు స్కోచ్ అవార్డులు నిదర్శనమన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది చేసిన కృషి ఫలితమే ఈ అవార్డులు అని సగర్వంగా తెలియజేస్తున్నాన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్, సీసీఎల్ఏ జయలక్ష్మి, సర్వే శాఖ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు జగన్ నిర్ణయం

### దీనిపై రెండో ఆలోచన లేదు: బొత్స

రాజమండ్రి,ఆగస్ట్21(సాక్ష్యం): ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మద్దతు ప్రకటించారు.. ఈ విషయమై రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్ పై క్లారిటీ ఇచ్చారు.. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేదే వైసీపీ విధానమని స్పష్టం చేశారు బొత్స.. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నాం.. గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారు.. ఇప్పుడు అదే విధంతో ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తాం అని స్పష్టం చేశారు.. అయితే, తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదని కొట్టిపారేశారు.. ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని భావించిన బీజేపీ.. ఎన్డీఏ కూటమితో పాటు-.. ఇతర పార్టీల నేతలతోనూ సంప్రదింపులు జరిపింది.. అయితే, ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించడంతో.. ఎన్నికలు అనివార్యం అయ్యాయి.. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి కూడా దక్షిణాదికి చెందినవారు కదా? అని ప్రశ్నించారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. వైఎస్ జగన్‌కు ఫోన్ చేసి ఈ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని కోరారు. ఇండియా కూటమి తన అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించడంతో పోటీ- అనివార్యమైందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌ను రంగంలోకి దింపుతున్నామని.. ఆయన్ను బలపరచాలని వైఎస్ జగన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జగన్.. పార్టీలో మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.. ఆ తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.. ప్రస్తుతం వైసీపీకి లోక్‌సభలో నలుగురు, రాజ్యసభలో ఏడుగురు.. మొత్తం 11 మంది సభ్యుల బలం ఉన్న విషయం విదితమే.

## యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు

### ఏర్పాట్లపై ఆరా తీసిన కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ,ఆగస్ట్21(సాక్ష్యం): యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ (యుపిఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు చేసిన తుది ఏర్పాట్లపై గురువారం జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్సి మెయిన్స్ పరీక్షలను నగరంలోని లబ్బీపేట రెడ్ సర్కిల్ లోని బిషప్ అజరయ్య బాలికల ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో ఈనెల 22,23,24 తేదీలు మరియు 30,31 తేదీలలో ఐదురోజుల పాటు-నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు 106 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, పేపర్-1 ఎస్సే పరీక్ష, 23వ తేదీ శనివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -2లో జనరల్ స్టడీస్-1, 23వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్ -3లో జనరల్ స్టడీస్ -2, 24వ తేదీ ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -4లో జనరల్ స్టడీస్-3, 24వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్-4 లో జనరల్ స్టడీస్ -4, తిరిగి 30వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్-ఏలో ఇండియన్ లాంగ్వేజ్, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్ -బి ఇంగ్లీష్, 31వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -6లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-1, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు



పేపర్-7లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-2 పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పై పరీక్షల నిర్వహణకు 11 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. ఆరుగురు విభిన్న ప్రతిభావంతులు పరీక్షలు రాసేందుకు అదే కళాశాల (బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశా) పరీక్ష కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు-చేశామన్నారు. పరీక్షల నిర్వహణకు ఇద్దరు వెన్యూ సూపర్వైజర్లు, ఇద్దరు అసిస్టెంట్ సూపర్వైజర్లను నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు- చేయాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన పరీక్ష కేంద్రం పేరు అభ్యర్థి వ్రాసే పరీక్ష కేంద్రం ఒకే విధంగా ఉ ండేలా జాగ్రత్త వహించాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన విధంగా ఎటు-వంటి అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా ఏపీఎస్ ఆర్టీసీ ఆ రూట్‌లో బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎటు-వంటి ఇబ్బందులు ఎదురైనా పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు-చేసినట్లు- జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, యుపిఎస్సి డిప్యూటీ- సెక్రటరీ, ఇన్స్‌పెక్టింగ్ ఆఫీసర్ సునీల్‌కుమార్ అగర్వాల్, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, ఆర్డీఓ కె. చైతన్య, బిషప్ అజరయ్య బాలికల కళాశాల ప్రిన్సిపల్ కె.సంధ్య, వైస్ ప్రిన్సిపల్ వి.సునీల్, -ఇైజన్ అధికారులు బి.రామకృష్ణ నాయక్, సి.లక్ష్మీనారాయణ రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

## విద్యారంగ అభివృద్ధితో పాటు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు

– బీసీ సంక్షేమ అధికారి జగదీష్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 21 ఆగస్టు** ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బీసీ సంక్షేమ అధికారి జగదీష్ అన్నారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో బీ.సీ బాలికల వసతి గృహాన్ని బీసీ సంక్షేమ అధికారి జగదీష్ ఆకస్మికంగా పరిశీలించారు సందర్శించి విద్యార్థినిలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో. విద్యార్థినిలకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన జిల్లా ఎస్పీ యం రాజేశ్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 21. (సాక్ష్యం)** నేరానికి సంబంధించి సంఘటన స్థలంలోని సాక్ష్యాధారాలను సేకరించి నిందితులను గుర్తించడంలో ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం కామారెడ్డి జిల్లా కు నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర. జిల్లా పోలీసు కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని కామారెడ్డి జిల్లా పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కెనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి పలు రకాల సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి, డీఎస్పీలు శ్రీనివాస్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ మరియు ఎస్ఐలు, , క్లూస్ టీమ్, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి క్రీడలకు బిక్కనూర్ విద్యార్థులు ఎంపిక



**బిక్కనూరు ఆగస్టు 21 (సాక్ష్యం న్యూస్)** భిక్కనూరు మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 19/8/2025 రోజున హైదరాబాదులోని ఆలే నరేంద్ర స్టేడియం గౌలిపురా లో రాష్ట్రస్థాయి టగ్ ఆఫ్ వార్ (తాడు యుద్ధం) పోటీలు నిర్వహించడం జరిగింది .తెలంగాణ రాష్ట్ర టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ వారు ఇట్టి పోటీలను నిర్వహించడం జరిగింది .ఇందులో మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు%ఖ%/17 బాలుర విభాగం లో పదవ తరగతి చదువుతున్న జి సంతోష్ బి సుశాంత్ %ఖ%/15 బాలుర విభాగంలో 8వ తరగతి చదువుతున్న బి మహేష్, డి రామ్ చరణ్ అను నలుగురు విద్యార్థులు జాతీయస్థాయి టగ్ ఆఫ్ వార్ క్రీడల్లో పాల్గొనుటకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం జరిగింది.వీరు మహారాష్ట్రలోని షిరిడి నగరంలో 23/08 /2025 నుండి 28/ 08 /2025 వరకు జాతీయస్థాయి పోటీలు నిర్వహించబడతాయి.మన పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు .నలుగురు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడానికి కృషి .చేసిన పిడి నరసింహారెడ్డి ని ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది. ఈ విషయాన్ని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నరసింహారెడ్డి మండల విద్యాధికారికి తెలియజేయడం జరిగింది.

## నానో యూరియాతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

– మండల వ్యవసాయ అధికారి కె ప్రజాపతి



**సదాశివనగర్ ఆగస్టు 21 (సాక్ష్యం న్యూస్)** రైతుల ఆదాయానికి ఊతం సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను ప్రవేశపెట్టడం ద్వారా రైతుల ఖర్చులను తగ్గించి, పంట దిగుబడులను పెంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని మండల వ్యవసాయ అధికారి కె. ప్రజాప్రతి తెలిపారు. 500 మిల్లీలీటర్ల నానో యూరియా బాటిల్ 45 కిలోల సాంప్రదాయ యూరియా బస్తాకు సమానం. ఇది మొక్కలకు నత్రజనిని మరింత సమర్థవంతంగా అందిస్తుంది, తద్వారా యూరియా వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.నానో యూరియా వాడకం వల్ల పంట దిగుబడులు 8% వరకు పెరిగే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది మొక్కల కిరణజన్య సంయోగక్రియను మెరుగుపరుస్తుంది మరియు వేరు వ్యవస్థను బలోపేతం చేస్తుంది. సాంప్రదాయ యూరియా బస్తా ధరతో పోలిస్తే నానో యూరియా బాటిల్ తక్కువ ధరకే లభిస్తుంది, ఇది రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. రవాణా మరియు నిల్వ ఖర్చులు కూడా తగ్గుతాయి. నానో యూరియా నేల, గాలి మరియు నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుంది. యూరియా లీచింగ్ (నేలలోకి ఇంకిపోవడం) మరియు వాయువులుగా మారడం వల్ల కలిగే నష్టాలను నివారించడం ద్వారా పర్యావరణ పాదముద్రను తగ్గిస్తుంది. నానో యూరియాను నీటిలో కలిపి ఆకులపై పిచికారీ చేయవచ్చు. ఇది రైతులు సులభంగా ఉపయోగించగలదు మరియు శ్రమను తగ్గిస్తుంది. మొక్కలు అవసరమైన నత్రజనిని నేరుగా ఆకుల ద్వారా గ్రహించుకుంటాయి. నానో కణాలు మొక్క కణాలలోకి సులభంగా ప్రవేశించి, మొక్క ఎదుగుదల మరియు అభివృద్ధికి అవసరమైన నత్రజనిని అందిస్తాయి. నానో యూరియా వినియోగంపై రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండడమే కాకుండా స్థిరమైన మరియు పర్యావరణ రహిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. రైతులు ఈ వినూత్న ఎరువులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని కోరారు

## దక్షిణ మధ్య రైల్వే ఆతిథ్యమిచ్చిన ఐఆర్ఓఎఫ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం






**సికింద్రాబాద్, ఆగస్టు 21 (సాక్ష్యం)** భారతీయ రైల్వే ప్రమోటి అధికారుల సమాఖ్య (ఐ ఆర్ ఓ ఎఫ్ ) ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం (ఈ సి ఎం) ఆగస్టు 21, 22 తేదీల్లో సికింద్రాబాద్ రైలు కళారంగ్‌లో ప్రారంభమైంది. ఈ సమావేశానికి దక్షిణ మధ్య రైల్వే ఆతిథ్యమిచ్చింది. ఢిల్లీలో ప్రధాన కార్యాలయం కలిగిన ఐ ఆర్ ఓ ఎఫ్ భారతీయ రైల్వేలో పనిచేస్తున్న గ్రూప్%-%బి ప్రమోటి అధికారుల (సుమారు 60%) ప్రతినిధ్య సంస్థగా కొనసాగుతోంది.సమావేశంలో ప్రమోటి అధికారుల పదోన్నతులు, కెరీర్ అభివృద్ధి, ఉద్యోగ సంబంధిత సవాళ్లు వంటి అనేక అంశాలపై విస్తృత చర్చ జరిగింది.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజీవ్ కుమార్ శ్రీవాస్తవ, అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాశ్ తో పాటు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.జీఎం శ్రీవాస్తవ మాట్లాడుతూ "భారతీయ రైల్వే దేశానికి జీవనాడి. ఇందులో ప్రమోటి అధికారులు వెన్నెముకలాంటివారు. విశేష అనుభవం కలిగిన ఈ కేడర్ "సిబ్బంది%-%ఉన్నతాధికారుల మధ్య వారధి పాత్ర పోషిస్తోంది. ఆవిరి యుగం నుంచి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వరకు వేగంగా అభివృద్ధి సాధించిన రైల్వే, ఇకపై బుల్లెట్ రైళ్ల నడిపే దిశగా అడుగులు వేస్తోంది" అని తెలిపారు.అదనపు జీఎం సత్యప్రకాశ్ మాట్లాడుతూ, ప్రమోటి అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను రైల్వే బోర్డు అగ్రస్థాయిలో ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. ఐ ఆర్ .పి.ఓ ఎఫ్ సెక్రటరీ జనరల్ డా. అమిత్ జైన్ సంస్థ కార్యకలాపాలను వివరించారు. ఐ ఆర్ పి ఓ ఎఫ్ అధ్యక్షుడు శ్రీ దీపక్ రాజ్ కూడా సమావేశంలో పాల్గొన్న అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు.భారతీయ రైల్వేలో గ్రూప్%-%ఏ యూపీఎస్సీ ద్వారా నేరుగా నియామకం), గ్రూప్%-%బి (డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ల ద్వారా చేరిక) అనే రెండు విధానాలున్నాయి. వీటిలో గ్రూప్%-%బి అధికారుల తరఫున ఐ ఆర్ పి ఓ ఎఫ్ వేదికగా నిలుస్తోంది. ఈ సమావేశంలో 2019 నుండి కొత్తగా ఎంపికైన గ్రూప్%-%బి అధికారుల పదోన్నతులు ఆలస్యంగా సాగుతున్న విషయం, గ్రూప్%-%ఏలోకి వారి ఇన్‌డక్షన్ గణనీయంగా తగ్గిపోవడం వంటి ప్రధాన సమస్యలను ప్రతిపాదించారు. గత 10 ఏళ్లలో రైల్వే ట్రాక్ కిలోమీటర్లు, ఆస్తులు రెట్టింపు అయినా, గ్రూప్%-%ఏలోకి జరిగే ఇన్‌డక్షన్ దాదాపు 50 శాతం తగ్గిందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యల పరిష్కారానికి రైల్వే బోర్డు తక్షణ చర్యలు తీసుకోవాలని ఐ ఆర్ పీ ఓఎఫ్ బలంగా కోరింది. ఇప్పటికే ఈ అంశాలపై ఐఆర్ పీఓఎఫ్ నిరంతరం రైల్వే బోర్డు అగ్రాధికారుల దృష్టికి తీసుకువెళ్తోందని నేతలు పేర్కొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

– జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి ఆగస్టు 21 (సాక్ష్యం న్యూస్)** గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, పక్కా ప్రణాళిక రూట్ మ్యాప్ ద్వారా, గణేష్ మండపాల ఏర్పాటు విగ్రహాల ఎత్తు, తదితర అంశాలు, పరిశీలించాలని, శాంతి కమిటీలు , ఉత్సవ నిర్వహణ కమిటీ లతో ముందస్తు సమావేశాలు నిర్వహించి శాంతియుత వాతావరణంలో నవరాత్రులు జరుపుకునేలా కృషి చేయుటకు వారికి సూచించాలన్నారు, మండపాల ఏర్పాటులో విద్యుత్ సరఫరా, అగ్ని ప్రమాదాలు జరగకుండా, చర్యలు తీసుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ద్వారా సంబంధిత నిమజ్జనం జరిగే చెరువుల వద్ద గజఈతగాళ్లను (స్విమర్స్ ) సిద్ధం చేయాలని, ప్రస్తుత వర్షాకాల నేపథ్యంలో చెరువులు అధిక స్థాయి నీటితో ఉన్నాయని చిన్న పిల్లలు ఈతరానివారు అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని, నిమజ్జనం వద్ద ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ప్రభుత్వ సూచించిన ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, మెడికల్ అండ్ హెల్త్, విద్యుత్, మత్స్యశాఖ, అగ్నిమాపక, రవాణా, ఫుడ్ సేఫ్టీ, ఎక్సైజ్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, రెవెన్యూ తదితర అన్ని విభాగాల వారీగా వారికి కేటాయించిన విధంగా పకడ్బందీ గా విధులు నిర్వహించి గణేష్ నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు, ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూర్ రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, సంబంధిత విభాగాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, కలెక్టరేట్ సూపర్డెంట్ రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలి

– మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే డిమాండ్





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 21 (సాక్ష్యం న్యూస్)** వారం రోజులుగా కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే డిమాండ్ చేశారు. డోంగ్లి మండలంలో పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను ఆయన పరిశీలించారు. జుక్కల్ నియోజకవర్గ వ్యాప్తంగా దెబ్బతిన్న పంటలకు వెంటనే పంట నష్టం అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నష్టం అందించాలని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు పంట పెట్టుబడి సాయంగా రైతుబంధును అందించేవారని, 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాయ ప్రజలకు మాటలు చెప్పి.. గద్దెనెక్కి రైతులను విస్మరించిందని మండిపడ్డారు. రైతులకు అందించాల్సిన రైతుబంధును నాలుగు సీజన్లకు గాను ప్రతి ఎకరాకు 30 వేల రూపాయలను అందించాల్సి ఉండగా 11 వేల రూపాయలని అందించిందని, మిగతా ప్రతి ఎకరాకు19వేల రూపాయలు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని, రుణపడి ఉన్న రైతుబంధు మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడంతో పాటు వర్షాల వల్ల దెబ్బతిన్న పంట నష్టపరిహారాన్ని కూడా వెంటనే రైతులకు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

**అధికారులకు ధన్యవాదాలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే**

గత నాలుగు రోజుల క్రితం కురిసిన నియోజకవర్గంలోని నిజాంసాగర్, కౌలాస్ నాలా ప్రాజెక్టులలో ఎగువ నుండి వరద నీరు వచ్చి చేరడంతో నిజాంసాగర్, కౌలాస్ నాల వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో బిచ్కుంద మండలంలోని శేట్లూరు గ్రామంలో ముగ్గురు గొర్రెల కాపరులు, ఒక రైతు తో పాటు 656 గొర్రెలను ప్రాణాలతో పాటు రక్షించిన అధికారులకు, రెస్క్యూ టీం సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే తో పాటు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సిబ్బంది ఇష్టారాజ్యం

– హాజరు పట్టికలో ఉన్న విద్యార్థులకు రోజు వచ్చే విద్యార్థులకు పొంతనే లేదు




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 21 (సాక్ష్యం న్యూస్)** బిచ్కుంద మండల కేంద్రంలోని 13వ వార్డులో గల అంగన్వాడీ కేంద్రం పై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఫలితంగా ఆ కేంద్రంలో టీచర్, ఆయా ఇష్టారీతిన విధులు నిర్వర్తిస్తున్నారు. అంగన్వాడి కేంద్రానికి ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరువడడంతో అంగన్వాడీ టీచర్ మరియు ఆయా ఇష్టరీతిన వ్యవహరిస్తున్నారు.

**సిబ్బంది ఇష్టారాజ్యం..**

బిచ్కుంద మండల కేంద్రంలోని 13 వ వార్డులో గల అంగన్వాడీ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. టీచర్,ఆయా సమయపాలన పాటించడం లేదు. ఇష్టారీతిన కేంద్రాలు తెరుస్తున్నారు. సమయానికి ముందే మూసివేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రం లో పిల్లలు లేకున్నా.. ఉన్నట్లు రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఐదు నుంచి 6 మంది పిల్లలే వస్తున్నప్పటికిని రికార్డులో 18 వరకు ఉన్నట్లు రాస్తున్నారు. వారి పేరు మీద వచ్చిన సరుకులను పక్కదారి పట్టిస్తున్నారు. అంటూ పలువురు గుసగుసలాడుకుంటున్నారు.

**అధికారుల పట్టింపేది..!**

బిచ్కుంద మండల కేంద్రంలోని 13వ వార్డులో గల అంగన్వాడి సెంటర్ పై సీడీపీవో పర్యవేక్షణ ఉండాలి. కానీ సిడిపిఓ పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టరీతిన మారిందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అంగన్వాడి సెంటర్లలో ప్రభుత్వం ఓవైపు చిన్నారులకు, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని సూచిస్తోంది. వివిధ పథకాలు అమలు చేస్తూ లబ్ధిదారుల సంఖ్య పెంచాలని ఆదేశిస్తోంది. కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మండలంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై దృష్టి పెట్టాలని, విధులు సక్రమంగా నిర్వహించనివారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంగన్వాడి కేంద్రంలో 18 మంది చిన్నారులు ఉండగా రోజుకు కనీసం ఐదారు మంది విద్యార్థులు కూడా హాజరు కాకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా ఉదయం 9 గంటలకు తెరవాల్సిన అంగన్వాడి కేంద్రం 10:30 గంటలు అయినా తెలుసుకోవడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసేందుకు ఎన్నో చర్యలు చేపడుతున్నాయి. వీటిని పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. క్షేత్రస్థాయిలో వీటి పరిస్థితి మాత్రం అధ్వానంగా ఉంది కనీసం బాలింతలు, గర్భిణులకు పోషకాహారం కూడా అందించడం లేదు. ఏవేవో కారణాలతో అంగన్వాడి కార్యకర్త విధులకు హాజరు కావడం లేదు. ఈ విషయమై పత్రికా విలేకరి అంగన్వాడి సెంటర్ ను పరిశీలించగా కేవలం ఐదు ఆరుగురు చిన్నారులు మాత్రమే కనిపించడం గమనార్హం. కాగా హాజరు పట్టికలో మాత్రం 18 మంది విద్యార్థులు నమోదయి ఉండడం ఆలోచించదగ్గ విషయమే అంగన్వాడి కేంద్రానికి భోజనం చేసేందుకు బాలింతలు గృహిణులు. భోజనానికి రాకున్నప్పటికిని హాజరు పట్టికలో మాత్రం వస్తున్నట్టు నమోదు కాబడి ఉండడం గమనార్హం ఇప్పటికైనా ఉన్నతాధికారులు అంగన్వాడీ కేంద్రంపై దృష్టి పెట్టాలని విధులు సక్రమంగా నిర్వహించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మెన్యూ ప్రకారం మధ్యాహ్నం భోజనం వండాలి

– ఎన్ శంకర్ మండల విద్యాధికారి






**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో గురువారం రోజున గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల రహమత్ నగర్ మరియు ప్రభుత్వ ప్రాథమిక నెంబర్–3 పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. రహమత్ నగర్ పాఠశాలలో తరగతి వారిగా విద్యార్థుల సబ్జెక్టులను పరిశీలన చేయడం జరిగిందని, మధ్యాహ్న భోజనం వండె వంటశాలను మరియు పరిసరాలను పరిశీలించడం జరిగిందని శుభ్రంగా లేని వాటిని వెంటనే శుభ్రపరిచాలని, విద్యార్థులకు ఇబ్బంది కాకుండా చూడాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం మెన్యూ ప్రకారం వండి వడ్డించాలని,వారానికి మూడుసార్లు గుడ్లు అందించాలని తెలిపారు. నెంబర్–3 పాఠశాలలో పరిసరాలు, పై కప్పు శుభ్రంగా లేవని, వాటిని శుభ్రం చేసి విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. పాఠశాలలో తరగతి గోడల పై గల బొమ్మల పెయింటింగ్ బాగుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం ఇన్కేషాప్ అలీ, ఇంచార్జీ హెచ్.ఎం మంగ, సిఆర్పి రాజేశ్వర్ టీచర్స్ పాల్గొన్నారు.

## శ్రావణమాసం చివరి గురువారం
# సందర్భంగా గురు పీఠంలో ప్రత్యేక పూజలు

– అన్నదానం నిర్వహించినవారుదిగల పద్మారావు వెంకటలక్ష్మి దంపతులు







**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠం దేవాలయంలో గురువారం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పశ్చిమగోదావరి జిల్లా, పెరవల్లి మండలం, అన్నవరప్పాడు గ్రామ వాస్తవ్యులు, దిగల పద్మారావు, దిగల వెంకటలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో,కుటుంబ సభ్యుల దిగల హారిక దుర్గ భవాని, దిగల శ్యామలాదేవి ఆధ్వర్యంలో శ్రీ గురు పీఠం దేవాలయంలో శ్రీ దత్తాత్రేయ, శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ఆలయానికి వచ్చే భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం ట్రస్ట్ సేవాసమితి సేవకులు కుమ్మరి భాస్కర్,కొంతన్ పల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నార

## ఓయూ ఫ్యాకల్టీ
# ఆఫ్‌లా డీన్‌గా ప్రొఫెసర్ ఎన్ వెంకటేశ్వర్లు



**సికింద్రాబాద్, ఆగస్టు 21 (సాక్ష్యం)** ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ లా గా ప్రొఫెసర్ ఎన్. వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం లా ఫ్యాకల్టీ డీన్‌గా నియమిస్తూ ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలగరం నియా మకపు పత్రాన్ని జారీచేశారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి రెండు సంవత్సరాల పాటు ఓయూ లా ఫ్యాకల్టీ డీన్ పదవిలో కొనసాగనున్నారు .ప్రొఫెసర్ బి. విజయలక్ష్మి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

## చిలకలగూడ హనుమాన్ టెంపుల్
# ట్రస్ట్ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**సికింద్రాబాద్, ఆగస్టు 21 (సాక్ష్యం)** చిలకలగూడ హనుమాన్ టెంపుల్ నూతన ట్రస్ట్ కమిటీని సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయించారు. కమిటి చైర్మన్‌గా చక్రధర్, మెంబర్స్‌గా హరిబాబు, బ్రహ్మాజీ, మన్మథ కుమార్, లక్ష్మి, క్రాంతి కుమార్, ఈవో శ్రీనివాస్, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ఆండాలమ్మ, సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు.



## భాగ్యనగర్ ఉత్సవ సమితి
# ఉప్పల్ కో-కన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్



**సికింద్రాబాద్, ఆగస్టు 21 (సాక్ష్యం)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి ఆధ్వర్యంలో నాచారం డివిజన్ పరిధిలో జరిగిన సమావేశంలో ఉప్పల్ కో–కన్వీనర్ గా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ నబీ నియమిస్తున్నట్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి కమిటీ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా కో–కన్వీనర్ గా నియమితులైన పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఈ బాధ్యతను ఇచ్చిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి కేంద్ర ప్రధాన కార్యదర్శి శశిదర్ రెడ్డి కి, కేంద్ర కమిటీ కార్యదర్శి బుచ్చిరెడ్డికి, పార్లమెంట్ కో –కన్వీనర్ రెవెళ్ల రాజుకి, ఉప్పల్ అసెంబ్లీ ఉత్సవ సమితి కన్వీనర్ చల్లా ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియచేస్తూ నాకు ఇచ్చిన భాద్యతను శ్రద్ధగా నిర్వహిస్తానని చెప్పారు. హిందూ సంప్రదాయాలను భావితరాలకు అందచేసేవిదంగా పనిచేస్తూ హిందూ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రతి మండపలో సనాతన ధర్మంలో హిందూ సాంప్రదాయలను ప్రతిభింభించేలా మండపాల నిర్వహణ, గణనాదునికి పూజలు జరిగేలా చూస్తానని తెలిపారు.

## ఆల్ ఇండియా బంజారా
# సేవా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షునికి సన్మానం

**సదాశివనగర్ ఆగస్టు 21 (సాక్ష్యం)** ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన రాథోడ్ సురేందర్ ను ఉత్తునూర్ గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్తునూర్ పిఎసిఎస్ చైర్మన్ ఖాట్మండీ ప్రభాకర్ రావు, తాజా మాజీ ఎంపీటీసీ ఖాట్మండీ రాం చంద్రావు, మెడికల్ వెంకట్రావు, గోగునూరి బాలయ్య, మొగుళ్ళ కార్తీక్, శ్యామ్ రావు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీకి చిక్కిన ఆర్మూర్ ఎంబీఐ వివేకనంద రెడ్డి

– 25 వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ఆగస్టు 21:** ఏసీబీ వాళ్లకు మరో తిమింగలం చిక్కింది. నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గుర్రం వివేకనంద రెడ్డి గురువారం 25 వేల లంచం తీసుకుంటుండగా నేరుగా ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఏసీబీ డిఎస్పి చంద్రశేఖర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం, ఒక వాహనం రిజిస్ట్రేషన్ కు సంబంధించి సదరు వివేకనంద రెడ్డి లంచం డిమాండ్ చేయగా, సదరు బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు హేయ్ నా తెలిపారు. పాము చెప్పిన ప్లాన్ ప్రకారం గురువారం రిజిస్ట్రేషన్ దారుడు వివేకనంద రెడ్డి డ్రైవర్ ద్వారా లంచం తీసుకుంటుండగా తాము వల పని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకొని తదుపరి కార్యాచరణ చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**చెప్పేటివి ధర్మ సూత్రాలు.. చేసేటివి మాత్రం..**

ఆర్మూర్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకనంద రెడ్డి మాటలు మాత్రం స్వామీజీకి మించిన ఉపన్యాసాల కంటే అందంగా ఉంటాయి. కానీ చేసేటివి మాత్రం ఇలాంటి పనులే అన్నట్లుగా పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. మీదికి మాత్రం తాను శ్రీరామచంద్రుడినని, పనిలో తానంత దిట్ట లేరని, చూడడానికి స్ట్రిక్ట్ గా కనపడే అధికారిగా నిజాయితీపరుడుగా యూనిఫామ్ ధరించి తాను చేసే పనులు సూపర్ లను ఎంతో నిజాయితీపరుడుగా ఉండేది. కానీ తెర వెనుక బాగోతం చాలా పెద్దగానే ఉందని, పాపం పండినప్పుడే బట్టబయలవుతుందనేది నిజమైంది. తాను పనిలో సత్యహరిచంద్రుని, డబ్బులకు దూరంగా ఉంటానని చెప్పుకునే సదరు వ్యక్తి ఇలా ఎందుకు చేశాడో అర్థం కావడం లేదు. తాను యూనియన్ లీడర్ నని అందరికీ ఆదర్శప్రాయుడిగా చెప్పుకునే వివేకనందుడు లీలలు ఇలా బట్టబయలు అవుతాయని ఎవరు ఊహించలేదు.

# ఎస్ఎల్ఎన్ ప్రాపర్టీ ఆరవ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ఆకుల రామకృష్ణకు అందజేత

– ఎస్ఎల్ఎన్ ప్రాపర్టీ ఎండి జలగం రాకేష్



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ ఆరవ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం ఈనెల 25వ రోజున ఎస్ఎన్ఆర్ గార్డెన్ కొంపల్లిలో జరిగే మహోత్సవ కార్యక్రమానికి, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతులమీదుగా ఉత్తమ ద ట్రైప్స్ ఆఫ్ బిజినెస్ అవార్డు గ్రహీత సప్రాన్ వ్యాల్యూ డైరెక్టర్ ఆకుల రామకృష్ణ కు ఆహ్వాన పత్రికను ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ ఎండి జలగం రాకేష్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ స్థాపించి అనతి కాలంలోనే ఎన్నో విజయాలు సాధించి ఇప్పటివరకు ఐదు వేల మంది అసోసియేట్ మిత్రులను మూడు వేలమంది కస్టమర్ల ఆధార్ అభిమానాలను స్థాపించుకుంది అని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై అన్నారు. మీ అందరి కృషి సహకారం ప్రేమను రాగాలతో మన ఎస్ ఎల్ ఎన్ సమస్త ఆరు వసంతాలు పూర్తిచేసుకుని ఏడవ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభవేళ అని అన్నారు. అనంతరం ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ ఎండి జలగం రాకేష్ మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ ఆరో వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అద్భుతమైన మోటివేషన్ తో ప్రతి ఒక్కరిలో ఉత్తేజాన్ని నింపనున్న ఇంటర్నేషనల్ మోటివేషన్ స్పీకర్ శ్రీ పాద రాము. మరియు ఆటపాటలతో అలరించనున్న మంగ్లీ, మరియు ధూమ్ ధామ్ స్టెప్పులతో ఆకట్టుకోనున్న డి ప్రోగ్రాం సాయి మాస్టర్ టీం. మరియు స్పెషల్ గెస్టుగా ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంబిపూర్ రాజు, ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, కూన శ్రీశైలం గౌడ్, సీనియర్ లీడర్స్ కొలను హనుమంత్ రెడ్డి, మరియు కార్పోరేటర్స్ మేయర్ మున్సిపల్ చైర్మన్లు తదితరులు ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ ఆరవ వార్షికోత్సవ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేస్తారని అన్నారు. కావున ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే నమస్తే గోమారం కార్యక్రమం

– నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని గోమారం గ్రామంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం నమస్తే గోమారం అనే కార్యక్రమాన్ని గురువారం గోమారం గ్రామంలో ప్రారంభించారు. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గోమారం గ్రామంలో ప్రతి వీధిని తిరుగుతూ గ్రామ ప్రజల మౌలిక వసతులు, అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, తాగునీరు మరియు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను మరియు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయా లేవా అనేది తెలుసుకున్నారు. అనంతరం నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ఇల్లు రాలేదని మహిళామణులు నమస్తే గోమారం కార్యక్రమంలో తెలిపారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి అనాది కాలంలోనే నిరుపేదలకు ఇల్లు వచ్చాయని అన్నారు. వచ్చే మూడు సంవత్సర కాలంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు సన్న బియ్యం ఇస్తుందని అన్నారు. గోమారం గ్రామము ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామం మొత్తం పర్యటించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాదాపు 38 లక్షలు ఆరు నెలల కాలంలోనే ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మరియు ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి మరియు నియోజకవర్గ నిధుల నుండి గోమారం గ్రామమును అభివృద్ధి పథంలో తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోమారం మాజీ సర్పంచ్, మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు ఉమా లక్ష్మీకాంతం, కమలాపూల్ సింగ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, గోమారం మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, గోమారం మాజీ ఉప సర్పంచ్ కాముని శ్రీనివాస్, శివంపేట్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్, మరియు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రెడ్డి





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని గోమారం గ్రామంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం నమస్తే గోమారం అనే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు . అనంతరం మండలంలోని కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామంలోని ప్రతి వీధిని తిరుగుతూ మౌలిక వసతులు డ్రైనేజీ తాగునీరు సిసి రోడ్లు మరియు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా లేదని అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని ఆపద సమయంలో ఆపన్నా హస్త అందిస్తూ పేదవారికి అండగా నిలుస్తుంది అని నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు, శివ్వంపేట మండల కేంద్రంలో 24 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ 8,60,000 చెక్కుల పంపిణీ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి ప్రభుత్వం అని పేదవాని కనీస అవసరాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతుందని అందులో భాగంగానే ఇందిరమ్మైండ్లు,సన్న బియ్యం,రైతు భరోసా,ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలా మొదలగు సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,శివ్వంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మాధవరెడ్డి,కర్ణాకర్ రెడ్డి,సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం,మాజీ జెడ్పిటిసి కమలాపుల్ సింగ్,రాష్ట్ర నాయకులు తరుణ్,నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి,గడ్డమీద కృష్ణ,నారా గౌడ్,మండల యూత్ అధ్యక్షులు అక్బర్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్ గణేష్ నగర్‌లో ఘనంగా శ్రీకృష్ణుడి ఊరేగింపు

**సికింద్రాబాద్, ఆగస్టు 21 (సాక్ష్యం)** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఉప్పల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ గణేష్ నగర్ లో శ్రీ కృష్ణ భగవానుడి ఊరేగింపు కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఉప్పల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడి ప్రతిమ ను కృష్ణ జన్మాష్టమి ఉప్పల్ లోని శ్రీనివాస హైట్స్ వెనుక గాంధీ విగ్రహం ఎదురు రోడ్ గణేష్ నగర్ లో వేదిక నిర్మించారు. కొలువు తీర్చి స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు , భగవద్గీత శ్లోక పారాయణం చేసి 6 వ రోజు గురువారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండుగగా జరిపారు. కొలువు ప్రాంగణం గణేష్ నగర్ నుండి బయలుదేరి సెవెన్ హిల్స్ కాలనీ మీదుగా తిరిగి శ్రీ కృష్ణ కొలువు ప్రాంగణం వేదిక వద్ద కు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు ఊరు ఎరిగింపు అంగరంగ వైభవంగా జరిగింది. కార్య క్రమం లో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఉప్పల్ ఉత్సవ నిర్వాహకులు బి. సరిత శ్రవణ్ కుమార్, జి. శ్రీనివాస్ ఆచారి, శ్రీలత, స్వరూప, రవీంద్ర, హైదరాబాద్ అధ్యక్షుడు గిరి, ఎన్ ఎస్. కుమార్, చంద్ర శేఖర్, విజయ్ పాల్ రెడ్డి ప్రబోధ సేవా సమితి భక్తులు 200 మంది పాల్గొన్నారని సరిత శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు.






## శ్రేయస్ అయ్యర్‌కు అన్యాయం జరిగింది

### పాకిస్థాన్‌లో ఉండుంటే ఉన్నత స్థాయి గౌరవం దక్కేది
### పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ

ఆసియా కప్ 2025 జట్టులో శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్లను ఎంపిక చేయకపోవడం ప్రకంపనలు సృష్టిస్తోంది. కేవలం భారత్‌లోనే కాకుండా పాకిస్థాన్‌లో కూడా దీని గురించి చర్చిస్తున్నారు. ఆసియా కప్ జట్టు నుంచి నుంచి శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ వంటడి ఆటగాళ్లను తప్పించడంపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శ్రేయస్ అయ్యర్‌కు అన్యాయం జరిగిందని.. ఈ ఆటగాళ్లు పాకిస్థాన్‌లో ఉండుంటే వారికి ఉన్నత స్థాయి గౌరవం దక్కేదని ఆయన అన్నారు.ఆసియా కప్ కోసం భారత్ ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీలకు చోటు దక్కకపోవడంపై బాసిత్ అలీ తన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2025లో శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా రాణించాడు. 17 మ్యాచ్‌లలో 50.33 సగటు, 175.07 స్ట్రైక్ రేట్‌తో 604 పరుగులు చేసి ఈ సీజన్‌లో ఆరో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అయినప్పటికీ శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో చోటుదక్కకపోవడం గమనార్హం.కమ్రాన్ అక్మల్‌తో కలిసి ఓ యూట్యూబ్ షోలో బాసిత్ అలీ మాట్లాడుతూ.."శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ పాకిస్థాన్‌లో ఉండుంటే వారు 'ఏ' కేటగిరీలో ఉండేవారు" అని అన్నారు. "అయ్యర్‌కు అన్యాయం జరిగింది. అతను జట్టులో ఉండాల్సింది" అని బాసిత్ అలీ అన్నారు.భారత్‌కు ఏ జట్టు గట్టి పోటీ ఇస్తుందో కూడా బాసిత్ అలీ పేర్కొన్నారు. ఈ విషయంలో పాకిస్థాన్ పేరు చెప్పకుండా శ్రీలంకను పేర్కొనడం విశేషం. "భారత జట్టు చాలా పటిష్టంగా ఉంది, వారికి శ్రీలంక మాత్రమే పోటీ ఇవ్వగలదు" అని ఆయన అన్నారు.ఆసియా కప్‌లో భారత్ తమ మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడుతుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో హై-వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ రెండు మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతాయి. ఆ తర్వాత భారత్ తన చివరి లీగ్ మ్యాచ్‌ను సెప్టెంబర్ 19న అబుదాబిలో ఒమన్‌తో ఆడనుంది.



## సంజూ కోసం రెండు ఫ్రాంచైజీల పోటీ

ఐపీఎల్ 2026 కోసం ఫ్రాంచైజీలు అప్పుడే సన్నాహాలు ప్రారంభించేశాయి. ఇంటర్నల్ ట్రేడింగ్‌లో భాగంగా ఆటగాళ్లను మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సంజూ శామ్సన్ కోసం ఇప్పుడు రెండు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయి. సంజూ శామ్సన్ కోసం కొత్తగా కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరసారాలు మొదలెట్టింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఐపీఎల్ 2026 కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. అందుకే ఈ జట్టు యాజమాన్యం ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శామ్సన్‌పై కన్నేసింది. సంజూ శామ్సన్‌కు కెప్టెన్‌గా మంచి అనుభవం ఉండటమే కాకుండా అద్భుతమైన బ్యాటర్ కమ్ వికెట్ కీపర్. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్ఆర్ జట్టు ఇతడిని 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. మరిప్పుడు సంజూని వదులుకుంటుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఎందుకంటే ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం చెన్నై సూపర్ కింగ్స్‌కు ఓ ఆఫర్ చేసింది.

సీఎస్కేకు చెందిన ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, శివమ్ దూబేను ఇస్తే సంజూని ఇస్తామని చెప్పింది. అయితే రవీంద్ర జడేజాను వదులుకునేందుకు ఇష్టం లేని సీఎస్కే ఈ ఆఫర్ నిరాకరించింది. దాంతో ఇప్పుడు సంజూ కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరాలు మొదలెట్టింది.కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లు రమణదీప్ సింగ్, రఘువంశీని ఇచ్చేసి సంజూ శామ్సన్‌ని తీసుకోవాలనుకుంటోంది. అదనంగా 11 కోట్లు కూడా ఇస్తుంది. ఎందుకంటే కేకేఆర్ ఇవ్వాలనుకున్న ఆటగాళ్ల విలువ 7 కోట్లు కాగా సంజూ శామ్సన్ ట్రేడ్ విలువ 18 కోట్లు. కేకేఆర్ చేసిన ప్రతిపాదన ఆర్ఆర్ జట్టుకు బాగానే గిట్టుబాటవుతుంది. ఎందుకంటే రమణదీప్ వంటి మంచి ఫినిషర్ రావడమే కాదు 11 కోట్లు కలిసొస్తాయి.అందుకే కేకేఆర్ చేసిన




ఆఫర్ రాజస్తాన్ రాయల్స్ ఒప్పుకునే అవకాశం కన్పిస్తోంది. సంజూ శామ్సన్ కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి తనను రిలీజ్ చేయాలంటూ స్వయంగా కోరుకున్నాడు. అందుకే సంజూ కోసం వివిధ ఫ్రాంచైజీలు ప్రయత్నాలు ప్రారంభించాయి.

ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తరువాత కెప్టెన్‌ను తప్పించి ఘోరమైన తప్పు చేసినట్టుగా విమర్శలు ఎదుర్కొంటున్న కేకేఆర్ జట్టుకు అర్జెంటుగా మంచి అనుభవం కలిగిన కెప్టెన్ కమ్ బ్యాటర్ అవసరం. సంజూ శామ్సన్‌లో ఈ లక్షణాలు ఉండటమే కాకుండా మంచి కీపర్ కూడా కావడంతో కేకేఆర్‌కు మరింత లబ్ది చేకూరనుంది. అందుకే సంజూ కోసం కేకేఆర్ గట్టిగా ప్రయత్నించవచ్చు.

## జాక్ క్రాలీ అద్భుతమైన బ్యాటింగ్

ఇంగ్లాండ్‌లో 'ది హండ్రెడ్' టోర్నమెంట్ మ్యాచ్‌లు శరవేగంగా సాగుతున్నాయ్. ఇందులో ఆగస్టు 20న లండన్ స్పిరిట్, నార్తర్న్ సూపర్‌చార్జర్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్ వంటి దిగ్గజ ఆటగాళ్లు బరిలోకి దిగినప్పటికీ.. జాక్ క్రాలీ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. జాక్ క్రాలీ తన పదునైన బ్యాటింగ్‌తో అతడి జట్టు నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌ను విజయపథంలో నడిపించాడు. ఈ మ్యాచ్‌లో, లండన్ స్పిరిట్ 8 వికెట్ల తేడాతో ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది.ఈ మ్యాచ్‌లో లండన్ స్పిరిట్ మొదట బ్యాటింగ్ చేసింది. డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్ వంటి దిగ్గజ ఆటగాళ్లు ఉన్నప్పటికీ.. ఆ జట్టు పూర్తిగా నిరాశపరిచింది. నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌పై డేవిడ్ వార్నర్ తన ఖాతాను కూడా తెరవలేకపోయాడు. కేన్ విలియమ్సన్ కేవలం 10 పరుగులకే పెవిలియన్ చేరాడు. దీని తర్వాత, ఓల్లీ పోప్ అజేయంగా 52 పరుగులు చేశాడు. దీంతో లండన్ స్పిరిట్ 100 బంతుల్లో 135 పరుగులు చేయగలిగింది.నార్తర్న్ సూపర్‌చార్జర్స్ 136 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా ఛేధించగలిగింది. దీనికి జాక్ క్రాలీ, డేవిడ్ మలన్ సహాయం చేశారు. ఈ ఇద్దరు ఓపెనర్లు మొదటి వికెట్‌కు 63 పరుగులు జోడించారు. దీని తర్వాత డేవిడ్ మలన్ అవుట్ కాగా.. జాక్ క్రాలీ ఒక ఎండ్ నుంచి పరుగుల వరద పారించాడు. తన ఇన్నింగ్స్‌లో 38 బంతులు ఎదుర్కొని అజేయంగా 55 పరుగులు చేశాడు. 66 నిమిషాల పాటు కొనసాగిన ఈ ఇన్నింగ్స్‌లో జాక్ క్రాలీ స్ట్రైక్ రేట్ 144.73 కాగా.. మొత్తం 5 ఫోర్లు, 2 సిక్సర్లు బాదాడు. ది హండ్రెడ్ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌లలో లండన్ స్పిరిట్.. నాలుగో ఓటమిని చవిచూసింది. అటు నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌కు ఇది నాల్గవ విజయం. తన అద్భుతమైన ఇన్నింగ్స్‌కు జాక్ క్రాలీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.




## ముంబై కెప్టెన్సీకి రహానే గుడ్ బై..

ఒకవైపు భారత క్రికెట్ జట్టులో కొత్త మార్పులు జరుగుతున్నాయి, ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లోనూ అదే జరుగుతోంది. అజింక్య రహానే ముంబై కెప్టెన్సీని వదిలేశాడు. అయితే అతను ముంబై జట్టు కోసం ఆడటం కొనసాగిస్తానని కూడా స్పష్టం చేశాడు. అతనితోపాటు, చెతేశ్వర్ పుజారా కూడా రాబోయే దేశవాళీ సీజన్‌లో అందుబాటులో ఉంటాడు. ఇప్పుడు ఒక యువ ఆటగాడికి జట్టును అప్పగించాల్సిన సమయం ఆసన్నమైందని రహానే భావిస్తున్నాడు. ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పాడు. కొత్త రంజీ సీజన్ అక్టోబర్ 15 నుంచి ప్రారంభం కానుంది. అంతకుముందు అజింక్య రహానే ముంబై కెప్టెన్సీని వదిలేస్తూ,"ముంబై జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం. దానితో ఛాంపియన్‌షిప్ గెలవడం గౌరవంగా భావిస్తున్నాను. కొత్త సీజన్ సమీపిస్తున్నందున, ఇప్పుడు కొత్త కెప్టెన్‌ను సిద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని నేను భావిస్తున్నాను. అందుకే కెప్టెన్‌గా కొనసాగకూడదని నిర్ణయించుకున్నాను." అని అన్నాడు. అంతేకాకుండా, తాను ఆటగాడిగా ముంబై తరపున ఆడటం కొనసాగిస్తానని, వచ్చే సీజన్‌లో ఆడటానికి ఆసక్తిగా ఉన్నానని అజింక్య రహానే చెప్పాడు. అజింక్య రహానే 70 మ్యాచ్‌లలో ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించాడు, మరోవైపు, అతను తన 18 సంవత్సరాల దేశవాళీ కెరీర్‌లో ముంబై తరపున 186 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు.క్రికెట్‌బజ్ ప్రకారం, సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధికారి ఒకరు మాట్లాడుతూ,"పుజారా రాబోయే రంజీ సీజన్‌లో ఆడటానికి ఆసక్తి చూపించాడు. ఇది మాకు మంచి వార్త, ఎందుకంటే అతని అనుభవం జట్టుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పుజారా భారతదేశం తరపున 103 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడని, జూన్ 2023 తర్వాత అతనికి టీమ్ ఇండియాలో చోటు దక్కలేదు. ఇటీవల, చెతేశ్వర్ పుజారాను సెలెక్టర్లు దిలీప్ ట్రోఫీ కోసం వెస్ట్ జోన్ జట్టులో ఎంపిక చేయలేదు. దీనికి కారణం చెబుతూ, సెలెక్టర్లు యువ జట్టును తయారు చేయాలనుకుంటున్నామని చెప్పారు. రంజీ సీజన్ అక్టోబర్ 15 నుంచి ప్రారంభమవుతుంది, ఇక్కడ మొదటి మ్యాచ్‌లో సౌరాష్ట్ర కర్ణాటకతో తలపడుతుంది.

## పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదు

### పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వలేం
### కీలక నిర్ణయం తీసుకున్న భారత ప్రభుత్వం

పాకిస్థాన్‌తో జరిగే ఎలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనకూడదని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ద్వైపాక్షిక పోటీలో భాగంగా



పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వబోమని తేల్చి చెప్పింది. అయితే అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే ఆసియా కప్‌లో భారత్‌ను ఆడకుండా అడ్డుకోబోమని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు భారత్-పాకిస్థాన్ అంతర్జాతీయ మ్యాచ్‌లపై కొత్త విధానాన్ని ప్రటించింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. అయితే, ఒలింపిక్ ఛార్టర్ ప్రకారం అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఇలాంటి టోర్నమెంట్‌లో భాగంగా పాకిస్థాన్‌లో పర్యటించేందుకు అనుమతి ఇస్తారా? అని ప్రశ్నించగా, అప్పటి పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సంబంధాలు తెంచుకోవాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వచ్చాయి. దీంతో ఇటీవలే జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో కూడా భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌ను జరగలేదు. ఈ పరిస్థితుల్లో ఆసియా కప్‌లో ఏమి జరుగుతుందన్న దానిపై క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూశారు. అయితే, తాజాగా కేంద్రం అంగీకారం తెలపడంతో భారత్ - పాక్ మ్యాచ్ జరగనుంది.ఈ టోర్నీలో గ్రూప్ దశలో భారత్- పాకిస్థాన్ రెండు సార్లు తలపడే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14, 21 తేదీ (గ్రూప్, సూపర్ 4 దశ)ల్లో భారత్-పాక్ మ్యాచ్ ఆడనుంది. అంతేకాకుండా నాకౌట్ దశలోనూ మరోసారి ఇరుజట్లు పోటీపడే ఛాన్స్ కూడా ఉంది. ఫలితంగా ఇరు జట్లు మూడు సార్లు ఆడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లు అన్నింటికీ దుబాయ్ స్టేడియం వేదిక కానుంది.

# సెలెక్టర్ల కమిటీ నుంచి శరత్‌కు ఉద్వాసన ?

### అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్ మార్చిన బీసీసీఐ

టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం.టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది.




రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం.సీనియర్ మహిళలు, జూనియర్ పురుషుల భారత టీమ్‌లకు సంబంధించిన సెలెక్షన్ కమిటీల్లోనూ బీసీసీఐ కొత్త సభ్యులను నియమించనుంది. ఇందుకోసం దరఖాస్తులను ఆహ్వానించనుంది. భారత సీనియర్ మహిళల క్రికెట్ టీమ్ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ నీతూ డేవిడ్‌తో పాటు సభ్యులు ఆరతి వైద్య, మిథు ముఖర్జీల ఐదేళ్ల పదవీకాలం త్వరలో ముగియనుంది. భారత జూనియర్ పురుషుల టీమ్ సెలెక్షన్ కమిటీలో ప్రస్తుతం తిలక్ నాయుడు, రాణాదేవ్ బోస్, హర్విందర్ సింగ్ సోధి, పాథిక్ పటేల్, క్రిషేన్ మోహన్ ఉన్నారు. ఈ కమిటీలోనూ బీసీసీఐ మార్పులు చేసే అవకాశాలు ఉన్నాయి.2023 జూన్‌లో టీమ్ ఇండియా చీఫ్ సెలెక్టర్‌గా మాజీ పేసర్ అజిత్ అగార్కర్ బాధ్యతలను చేపట్టారు. నాటి నుంచి భారత జట్టు విజయాల్లో, సమయోచితంగా టీమ్‌ను కూర్చడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024లో టీ20 వరల్డ్ కప్‌ను, 2025 సంవత్సరం ఆరంభంలో ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్ఇండియా గెల్చుకుంది. అంతకు ముందు 2023లో భారత్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్‌లోనూ టీమ్ఇండియాను ఫైనల్‌కు చేర్చడంలోనూ చీఫ్ సెలెక్టర్ అగార్కర్‌దే ముఖ్య భూమిక. టీమ్ఇండియ టెస్ట్ జట్టు కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు, భారత టీ20 టీమ్ కెప్టెన్సీని సూర్యకుమార్ యాదవ్‌కు ఇవ్వాలనే నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకోవడంలోనూ ప్రధాన పాత్ర అగార్కర్‌దే. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్‌ల రిటైర్‌మెంట్ ప్రభావం పడకుండా టీమ్ఇండియాను అగార్కర్ చాలా నేర్పుతో కూర్చారు. దీన్ని బీసీసీఐ గుర్తించింది. ప్రస్తుతం కోహ్లీ, రోహిత్‌లు కేవలం వన్డేల్లో ఆడుతుండగా, అశ్విన్ అన్ని ఫార్మాట్లకు గుడ్‌బై చెప్పాడు.

## ఒలింపిక్స్ కోసం బిడ్ వేయండి

### భారత్‌కు ఆస్ట్రేలియా మద్దతు

2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం భారత్ బిడ్ వేయడానికి సిద్ధమవుతుండగా, ఆ దిశగా ఆస్ట్రేలియా తమ మద్దతును ప్రకటించింది. అహ్మదాబాద్‌ను కేంద్రంగా చేసుకుని భారత్ ఈ మహా క్రీడా సమరాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోందని సమాచారం. ఈ క్రమంలో భారత్‌కు కావాల్సిన సహకారం అందించేందుకు తాము ముందుంటామని ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ వెల్లడించారు.భారీ క్రీడా సమరాల నిర్వహణలో మాకు విస్తృత అనుభవం ఉంది. భారత్‌తో భాగస్వామ్యం కలగాలని కోరుకుంటున్నాం. ఆస్ట్రేలియా ఇప్పటికే 2032 ఒలింపిక్స్ కోసం సిద్ధమవుతోంది. భారత్ కూడా కామన్వెల్త్, ఆసియా గేమ్స్, ఒలింపిక్స్ నిర్వహణపై అడుగులు వేస్తుండటం సంతోషకరం. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఆస్ట్రేలియా సంస్థ డిజైన్ చేసింది. కాబట్టి భారత్‌కు ఈ మహా ఈవెంట్‌ను నిర్వహించడంలో పెద్ద అడ్డంకులు ఉండవు"



అని ఆయన అన్నారు.ఆస్ట్రేలియా ఇప్పటికే రెండుసార్లు ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చింది. 1956లో మెల్‌బోర్న్‌లో, 2000లో సిడ్నీలో పోటీలు జరిగాయి. ఇక 2032 బ్రిస్బేన్ ఒలింపిక్స్ కోసం ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. అంతేకాకుండా 1982, 2006, 2018లో కామన్వెల్త్ గేమ్స్ విజయవంతంగా నిర్వహించింది. ఈ అనుభవంతో భారత్‌కు కావాల్సిన సాయం అందిస్తామని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. భారత్ బిడ్‌కు ఆస్ట్రేలియా ఇచ్చిన ఈ మద్దతు, ఇరుదేశాల సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.ఒలింపిక్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న, ఎక్కువ దేశాలు బరిలో నిలిచే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. 2030 క్రీడలను గుజరాత్‌లో నిర్వహించేందుకు బిడ్ దాఖలు ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత ఒలింపిక్ సంఘం బిడ్‌కు ఆమోదం తెలిపింది. ఆగస్టు 31 గడువుకు ముందే ప్రతిపాదనలను సమర్పించాలని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది. కామన్వెల్త్ క్రీడలకు 2010లో తొలిసారి భారత్ ఆతిథ్యం ఇచ్చింది.



## మెగాస్టార్ చిరంజీవి, వశిష్ట, ఎంఎం కీరవాణి, యువి క్రియేషన్స్ సినిమాటిక్ ఎపిక్ 'విశ్వంభర' మెగా బ్లాస్ట్ గ్లింప్స్ రిలీజ్

రేపు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విశ్వంభర టీమ్ అభిమానులకు స్పెషల్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సోషల్-ఫాంటసీ స్పెక్టకిల్‌కు సంబంధించిన గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. వశిష్ట డైరెక్ట్ చేస్తున్న ఈ భారీ చిత్రాన్ని యువీ క్రియేషన్స్ పతాకంపై విక్రం, వంశీ, ప్రమోద్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలు క్రియేట్ చేస్తూ ఎపిక్ టోన్ సెట్ చేసింది.

ఓ బాబు, పెద్దాయన మధ్య జరిగే సంభాషణతో గ్లింప్స్ మొదలౌతుంది. విశ్వంభరలో జరిగిన పరిణామాల గురించి ఆ పెద్దాయన చెబుతాడు. ఒకరికి వచ్చిన స్వార్థం కారణంగా జరిగిన యుద్ధం... సమూహం ఎదురుచూసే రక్షకుడు ఎంట్రీ ఇవ్వడం హైలైట్‌గా నిలిచింది.

చిరంజీవి మాస్ లుక్‌లో, రక్షకుడిగా ఇచ్చిన పవర్‌ఫుల్ ఎంట్రీ గూస్‌బంప్స్ తెప్పించింది. వశిష్ట విజన్‌తో క్రియేట్ చేసిన ఈ యూనివర్స్ అద్భుతమైన గ్రాండియర్‌తో అదిరిపోయింది ప్రొడక్షన్ డిజైనర్ AS ప్రకాశ్ విశ్వంభర యూనివర్స్‌ని అద్భుతంగా తీర్చిదిద్దగా, సినిమాటోగ్రాఫర్ చోటా కె.నాయుడు ఫ్రేమ్‌లతో మ్యాజిక్ క్రియేట్ చేశారు. ఎం.ఎం.కీరవాణి ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇంపాక్ట్ రెట్టింపు చేసింది. విజువల్స్, VFX హాలీవుడ్ రేంజ్‌లో ఉండగా, యూవీ క్రియేషన్స్ హై ప్రొడక్షన్ వాల్యూస్ ప్రతీ షాట్‌లో అద్భుతంగా కనిపించాయి. చిరంజీవి కెరీర్‌లో ఈ చిత్రం మరో మైలురాయి కాబోతుందని గ్లింప్స్ ప్రామిస్ చేస్తోంది. ఈ గ్లింప్స్ మెగాస్టార్ పర్ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్ గా ఆకట్టుకుంది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్‌గా నటిస్తుండగా, అశికా రంగనాథ్, కునాల్ కపూర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే ప్రకటించినట్లుగా విశ్వంభర 2026 సమ్మర్ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది.

# విశ్వంభర మరోమా వాయిదా

మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర' సినిమాకు వశిష్ఠ దర్శకత్వం వహిస్తుండగా, చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఇప్పటికే చాలా సార్లు వాయిదా పడింది. వాస్తవానికి 2025 సంక్రాంతికే ఈ సినిమా రిలీజ్ కావల్సి ఉన్నా సమ్మర్‌కి పోస్ట్ పోన్ చేశారు. అయితే ఇప్పటికే మూవీకి సంబంధించి విడుదలైన గ్లింప్స్ కి నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా వి.ఎఫ్.ఎక్స్ గురించి చాలా నెగిటివ్ కామెంట్స్ వినిపించాయి. దీంతో నిర్మాతలు క్వాలిటీ- విషయంలో కాంప్రమైజ్ కాకూడదు అని భావించి మూవీని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. క్వాలిటీ- ఔట్‌పుట్ తోనే సినిమాని జనాల్లోకి వదలాలని భావించారు చిత్ర బృందం. కొద్ది సేపటి క్రితం యూవీ క్రియేషన్ చిన్న వీడియోని విడుదల చేయగా, ఇందులో చిరంజీవి ఆసక్తికర విషయాలు తెలియజేశారు. మూవీ ఆలస్యానికి కారణం మీకు అత్యున్నత ప్రమాణాలతో, బెస్ట్ క్వాలిటీతో మూవీని మన ముందుకు తీసుకురావాలనే చిత్ర బృందం ఇంత సమయం తీసుకుంటుందని చిరంజీవి అన్నారు. ఇది చందమామ కథలాగా సాగిపోయే అద్భుతమై కథ. చిన్న పిల్లలతో పాటు- పెద్దవాళ్లలో ఉండే చిన్న పిల్లలకి ఈ సినిమా బాగా నచ్చుతుంది అని చిరంజీవి అన్నారు. ఇక మూవీని 2026 సమ్మర్‌కి విడుదల చేయనున్నట్టు చిరంజీవి స్వయంగా చెప్పుకొచ్చారు. మూవీ విషయానికి వస్తే.. ఈ చిత్రం భారత పురాణాల ఆధారంగా రూపొందుతున్న ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్. 'మన పురాణాల ప్రకారం మొత్తం 14 లోకాలు ఉన్నాయని చెబుతారు. యమలోకం, పాతాళం, స్వర్గం వంటి వాటి వరకు సినిమాల్లో చాలామంది చూపించారు. కానీ 'విశ్వంభర'లో ఆ 14 లోకాలకు మూలమైన 'సత్యలోకాన్ని' చూపించబోతున్నాం అని ఇటీవల




దర్శకుడు చెప్పుకొచ్చారు. ఈ కథలో కథానాయకుడు ఆ లోకానికి ఎలా వెళ్తాడు? అక్కడి నుంచి కథానాయికను భూమిపైకి ఎలా తీసుకొస్తాడు? అన్న అంశం చుట్టూ సినిమా ఉంటుందని చెప్పాడు. ఇది ఒక రకమైన మిస్టిక్ యాత్రగా ఉంటుందని సమాచారం. ఈ సినిమా కోసం భారీ బడ్జెట్‌తో అద్భుతమైన సెట్స్ వేసి చిత్రీకరణ జరుపుతున్నట్టు- చిత్రబృందం వెల్లడించింది. ప్రతీ సన్నివేశం గొప్ప విజువల్ ఎఫెక్ట్స్‌తో కూడి ఉండేలా డిజైన్ చేస్తున్నారు. అందుకే ఇది చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత విజువల్‌గా రిచ్ సినిమా అవుతుందని భావిస్తున్నారు. చిరంజీవికి జోడీగా త్రిష నటించగా, మరో కీలక పాత్రలో ఆషికా రంగనాథ్ కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నప్పటికీ, ఇది పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు- ఇతర భాషలలో కూడా విడుదల కానుంది.



## పవన్ కేసరి, కావ్యా కళ్యాణ్ రామ్ జంటగా టి.డి.ఆర్ సినిమాస్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్.1 గా తలారి దినకరణ్ రెడ్డి నిర్మిస్తున్న నూతన చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం

టి.డి.ఆర్ సినిమాస్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్.1 గా కుంచం శంకర్ దర్శకత్వంలో తలారి దినకరణ్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు గురువారం (ఆగస్ట్ 21) నాడు ఘనంగా జరిగాయి. ముహూర్తపు సన్నివేశానికి రామ్ అబ్బరాజు క్లాప్ నివ్వగా, ప్రశాంత్ కుమార్ దిమ్మెల కెమెరా స్విచాన్ చేసి గౌరవ దర్శకత్వం వహించారు. రామ్ అబ్బరాజు, ప్రశాంత్ దిమ్మెల, అడిదాల విజయ్‌పాల్ రెడ్డి స్క్రిప్ట్ అందించారు. పవన్ కేసరి, కావ్యా కళ్యాణ్ రామ్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతాన్ని అందించనుండగా.. కెమెరామెన్‌గా సాయి పని చేయనున్నారు. ఇక ఈ మూవీ ప్రారంభోత్సవం సందర్భంగా...

★ హీరో పవన్ కేసరి మాట్లాడుతూ★ .. 'నా బాల్య స్నేహితుడు సన్నీ స్థాపించిన ఈ బ్యానర్ మీద సినిమాను చేస్తుండటం ఆనందంగా ఉంది. కావ్య ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్నారు. విజయ్ అన్న మంచి సంగీతాన్ని ఇవ్వబోతోన్నారు. డీఓపీ సాయితో మంచి బాండింగ్ ఏర్పడింది.

★ హీరోయిన్ కావ్యా కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ★ .. 'టి.డి.ఆర్ సినిమాస్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్.1 చిత్రంలో నేను హీరోయిన్‌గా నటిస్తున్నాను. దర్శక, నిర్మాతలు ఎంతో ప్యాషన్‌తో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. మా టీంలో ఇప్పటికే విజయ్ గారు మంచి ట్యూన్స్ ఇచ్చారు. ఓ మంచి చిత్రాన్ని ఆడియెన్స్ ముందుకు తీసుకు వస్తున్నామ'ని అన్నారు.

★ తలారి హేమావతి రెడ్డి మాట్లాడుతూ★ .. 'పవన్, కావ్యతో పని చేస్తుండటం ఆనందంగా ఉంది. శంకర్ గారు ఓ మంచి కథతో రాబోతోన్నారు. విజయ్ గారు ఆల్రెడీ మాకు మంచి ట్యూన్స్ ఇచ్చారు. ఇలానే అందరూ మా సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు. డైరెక్టర్ కుంచం శంకర్ మాట్లాడుతూ .. 'మా చిత్ర ప్రారంభోత్సవానికి వచ్చిన మీడియాకు థాంక్స్. నాకు సహకరించి ఇక్కడకు వచ్చిన మా మూవీ టీంకు థాంక్స్' అని అన్నారు. విజయ్ బుల్గానిన్ మాట్లాడుతూ .. 'మా మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నేను ఇంత వరకు కొత్త దర్శకులతోనే పని చేశాను. శంకర్ గారు మంచి కథను రాసుకున్నారు. ఈ కథ నాకు చాలా నచ్చింది. మంచి ట్యూన్స్ వస్తున్నాయి. పవన్ పెద్ద హీరో అవుతాడని అనిపిస్తోంది. కావ్య గారు ఈ మూవీకి పెద్ద ఎస్సెట్ అవుతారు. విప్లవ్ గారితో బేబీ మూవీకి పని చేశాను. మాలాంటి కొత్త వారిని ఎంకరేజ్ చేస్తున్న దినకరణ్ గారికి థాంక్స్' అని అన్నారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మిగిలిన వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు.

# సినిమా రైట్స్ దోపిడీ.. నిర్మాతల ఆవేదన

- "ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు" సినిమాపై ₹2 కోట్ల పెట్టుబడి
- విశ్వాస ఘాతుకం చేసిన రామకృష్ణ తోటపై కేసులు: నిర్మాతలు
- న్యాయం జరిగే వరకు పోరాడుతాం: నిర్మాతలు



హైదరాబాద్: "ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు" సినిమా నిర్మాణంలో నిర్మాతలు కే. మురళి (శరత్ వర్మ), బి. ఆనందబాబు తమపై పెద్ద మోసం జరిగిందని మీడియా ముందుకు వచ్చారు. "సినిమా కోసం మేము రూ.2 కోట్లు పెట్టుబడిగా పెట్టాం. మొత్తం ఖర్చు మేమే భరించాం. తిరిగి ఇవ్వలేకపోవడంతో సంబంధిత వ్యక్తి 2024 సెప్టెంబర్ 12న మా పేర్లపైకి సినిమా రైట్స్, కాపీరైట్స్, ఇంటెలెక్చువల్ ప్రాపర్టీస్ అన్నీ ఇష్టపూర్వకంగా ఇచ్చాడు. ప్రస్తుతం సినిమా రిలీజ్ పనులు కొనసాగుతున్నాయి. కానీ సహకరించాల్సిన రామకృష్ణ తోట మాపై విశ్వాస ఘాతుకం చేశాడు. సినిమా తనదేనని ప్రకటించి, అనుమతి లేకుండా టైటిల్, పోస్టర్లను పత్రికల్లో ప్రచురించాడు. ఇది మా హక్కులపై దాడి, మోసం. ఆర్థిక నష్టం మాత్రమే కాకుండా ప్రతిష్ట కూడా దెబ్బతిన్నది" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. "రామకృష్ణ తోటపై IPC 406, 420 (మోసం, విశ్వాస ఘాతుకం) సెక్షన్ల కింద, అలాగే కాపీరైట్ చట్టం 1957 ప్రకారం కేసులు నమోదు చేస్తాం. న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గం" అన్నారు. "సినిమా రంగంలో పెట్టుబడి పెట్టేవారి హక్కులు రక్షించకపోతే ఈ రంగం నాశనం అవుతుంది. సినిమా హక్కులు అతిక్రమించిన కుట్ర ఇది. నిర్మాత మండలి మాకు న్యాయం చేయాలి. ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. మీడియా మిత్రులు ఈ విషయం ప్రజలకు చేరేలా చేయాలి. మా న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని నిర్మాతలు స్పష్టం చేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న నాగచైతన్య దంపతులు

తిరుమల శ్రీవారిని సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో అక్కినేని నాగచైతన్య, శోభిత దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు- చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో నాగచైతన్య దంపతులకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. సినీ దర్శకుడు తివిక్రమ్ శ్రీవారిని దర్శించుకున్నారు.





## పూజా కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా "ఆత్మ కథ" చిత్ర ప్రారంభం

వారాహి ఎంటర్టైన్మెంట్ ప్రైవేటు లిమిటెడ్ బ్యానర్ పై శ్రీనివాస్ గుండ్రెడ్డి రచన దర్శకత్వంలో ప్రముఖ నటుడు జెమిని సురేష్ హీరోగా అఖిల నాయర్ తో జంటగా సమ్మట గాంధీ, బలగం విజయలక్ష్మి, చింటూ ధనరాజ్, తాగుబోతు రమేష్, మహేష్ విట్టా, నూకరాజు, గుర్రపు విజయ్ కుమార్, సుదర్శన్ రెడ్డి, బాబా శంకర్ తదితరులు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.వి.గోపి డిఓపిగా చేయగా రాఘవేంద్ర రెడ్డి ఎడిటింగ్ చేస్తున్నారు. సోమేశ్వర రావు నిర్మాతగా రానున్న ఈ చిత్రానికి అర్థం వారాహి శ్రేయాస్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్ర కథను నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్ గారు, అలాగే జెమిని కిరణ్ గారి చేతుల మీదగా అందుకోగా తొలిగా కెమెరా స్విచ్ ఆన్ చేశారు. జెమిని సురేష్ తల్లి జెమిని సుబ్బలక్ష్మి గారు ఈ చిత్రానికి తొలి క్లాప్ కొట్టి చిత్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జెమిని సురేష్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. నేను మీ జెమిని సురేష్. ఇది నా తొలి చిత్రం. నా 18 సంవత్సరాల కల నేడు నెరవేడబోతుంది. ఒక మంచి కథతో ప్రేక్షకులు ముందుకు రావాలి అని అనుకున్నాను. ఒక మంచి కథతో నాకు శ్రీనివాస్ గారు ఆత్మకథ చిత్రంతో అవకాశం ఇచ్చారు. నా ఈ చిత్ర పూజ కార్యక్రమానికి నాకు దేవుడు ఇలాంటి వ్యక్తి జెమిని కిరణ్ గారు వచ్చి ఆశీర్వదించినందుకు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నాను. అలాగే నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్ గారు పాల్గొనడం సంతోషకరం. అలాగే దండు శ్రీనివాస్ రాజు గారికి నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. నా తొలి చిత్రానికి మా అమ్మ చేతిలో మీదగా క్లాప్ కొట్టడం అనేది మరింత సంతోషకరం. అలాగే సమ్మట గాంధీ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే ఈ చిత్రంలో నటించిన నటీనటులకు, సాంకేతిక బృందానికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మీడియా నుండి వచ్చిన తొలి హీరో నేనే కాబట్టి మీడియా వారు ఉంటే నాకు కచ్చితంగా సపోర్ట్ చేస్తారని నమ్ముతున్నాను. ప్రేక్షకులు నన్ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటి అఖిల మాట్లాడుతూ... "మా చిత్ర బృందానికి అందరికీ ఆల్ ద బెస్ట్ చేసుకుంటున్నాను. నాకు అవకాశం ఇచ్చిన డైరెక్టర్ గారికి, ప్రొడ్యూసర్ గారికి, జెమిని సురేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. అందరూ మా చిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

సీనియర్ నటుడు సమ్మెట గాంధీ మాట్లాడుతూ... "ఆత్మకథ అనే చిత్రంలో నటించే అవకాశం నాకు జెమిని సురేష్ ద్వారా వచ్చింది. దానికి గాను జెమినీ సురేష్ కి ధన్యవాదాలు. ఈ చిత్ర దర్శకులు శ్రీనివాస్ గారికి నిర్మాతలకు అలాగే ఇతర నటీనటులకు, సాంకేతిక బృందం వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ చిత్రంలో నా పాత్ర ఎంతో కీలకం. ఇటీవల కాలంలో ఇటువంటి చిత్రం రాలేదు. మరొకసారి అందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను" అన్నారు.

దర్శకులు శ్రీనివాస్ గుండ్రెడ్డి మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. నేను ఇప్పటికే ఒక హిందీ సినిమాకు, నాలుగు కన్నడ చిత్రాలకి అలాగే ఒక తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించాను. కథని హీరోగా అనుకుని ఆత్మకథ అనే చిత్రాన్ని రచించాను. ఈ చిత్రంలో జెమిని సురేష్ గారు, సమ్మటి గాంధీ గారు రెండు స్తంభాలు వంటి వారు. నన్ను నమ్మి ముందుకు వచ్చిన ప్రొడ్యూసర్ గారికి నా ధన్యవాదాలు అనుకుంటున్నాను. అలాగే శ్రేయాస్ ను అతి చిన్న వయసులోనే సంగీత దర్శకునిగా తీసుకోవడానికి కారణం అతని టాలెంట్. ఈ చిత్రాన్ని అందరూ కలిసి ముందుకు తీసుకు వెళ్లాల్సిందిగా కోరుకుంటున్నాను" అన్నారు.

సంగీత దర్శకులు శ్రేయాస్ మాట్లాడుతూ... "నా పేరు శ్రేయాస్. గ్రేడ్ 6 చదువుతున్నాను. నేను ఇప్పటికే ఐదు ఇన్స్ట్రుమెంట్లు ప్లే చేస్తున్నాను. ఎన్నో సంగీత కోర్సులు కూడా నేర్చుకున్నాను. చిత్ర బృందం అందరికీ థాంక్స్" అన్నారు.

## సోనీ లివ్ ఒరిజినల్ ఇంట్రెస్టింగ్‌గా 'ఫోర్ అండ్ హాఫ్ గ్యాంగ్' ట్రైలర్.. ఆగస్టు 29న స్ట్రీమింగ్

సోనీ లివ్‌లో ఈ ఏడాది రానున్న మలయాళీ ఒరిజినల్ సిరీస్‌ల్లో 'ఫోర్ అండ్ హాఫ్ గ్యాంగ్' అందరినీ ఆకట్టుకునేలా ఉంది. యదార్థ సంఘటనల ఆధారంగా, త్రివేండ్రం బ్యాక్ డ్రాప్‌లో తీసిన ఈ డార్క్ యాక్షన్ కామెడీ అందరినీ ఆకట్టుకునేందుకు ఆగస్ట్ 29న మలయాళం, తెలుగు, తమిళ్ & హిందీ లో రానుంది. ఈ మేరకు తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.




'ఫోర్ అండ్ హాఫ్ గ్యాంగ్' అనే టైటిల్‌ను బట్టి చూస్తేనే కథ ఎలా ఉండబోతోందో అర్థం అవుతోంది. ఈ కథలో నలుగురు యువకులు, మురికివాడ నుండి వచ్చిన ఒక చిన్న పిల్లవాడు ఉంటారు. ఇక ఈ ఊర్లో ఆలయ ఉత్సవం జరిపి తమ గౌరవాన్ని పెంచుకోవాలని ఈ గ్యాంగ్ ప్రయత్నిస్తుంది. ఇక ఈ క్రమంలో వారికి ఎదురయ్యే పరిస్థితులు ఏంటి? ప్రత్యర్థుల నుంచి వచ్చే సమస్యలు ఏంటి? అక్కడి పూలు, పాల వ్యాపారాలను నియంత్రించే స్థానిక గ్యాంగ్‌స్టర్‌తో ఈ గ్యాంగ్‌కు వచ్చే ప్రమాదం ఏంటి? అన్నదే కథ.

మ్యాన్‌కైండ్ సినిమాస్ నిర్మించిన ఈ సిరీస్‌కు క్రిషాంద్ దర్శకత్వం వహించారు. ఈ సిరీస్‌లో జగదీష్, ఇంద్రన్స్, విజయరాఘవన్, హకీం షా, దర్శన రాజేంద్రన్, సంజు శివరామ్, సచిన్, శాంతి బాలచంద్రన్, నిరంజ్ మణియన్ పిళ్లై, శ్రీనాథ్ బాబు, శంబు మీనన్, ప్రశాంత్ అలెక్స్, రాహుల్ రాజగోపాల్, విష్ణు అగస్త్య వంటి వారు నటించారు. డార్క్ కామెడీ, యదార్థ ఘటనలు, ఎమోషన్స్‌తో తీసిన ఈ 'ఫోర్ అండ్ హాఫ్ గ్యాంగ్' ఆగస్టు 29 నుండి మలయాళం, తెలుగు, తమిళ్ & హింది భాషలలో సోనీ LIVలో మాత్రమే ప్రసారం కానుంది.

## ఇండస్ట్రీలో రాణించాలనుకునే నూతన రచయితలకు ఆహ్వానం.. ఆడిషన్స్ నిర్వహించనున్న ZEE రైటర్స్ రూం

ఇండస్ట్రీలోకి కొత్త నీరు రావాలని అంతా అంటుంటారు. కొత్త వారు వచ్చినప్పుడు.. కొత్త కథా రచయితలు, దర్శకులు వచ్చిప్పుడు మరింత కొత్త కథలు పుట్టుకొస్తుంటాయి. అందుకే న్యూ టాలెంట్ హంట్‌ను ZEE నిర్వహిస్తోంది. కథా రచయితలు, దర్శకుల కోసం ZEE టీం ఆడిషన్స్ నిర్వహిస్తోంది. ఒరిజినల్ సిరీస్‌లు, కొత్త కంటెంట్, అద్భుతమైన చిత్రాలతో ZEE5 ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో కొత్త టాలెంట్ కోసం ZEE5 టీం కొత్త ఆలోచనను తీసుకు వచ్చింది. ఇక ZEE5 టీం న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ క్రమంలో ZEE రైటర్స్ రూం అంటూ ఆగస్ట్ 30న ఆడిషన్స్ నిర్వహిస్తున్నారు. ఓటీటీ, ఫిల్మ్, టీవీ ఇలా ఏ ఫ్లాట్‌ఫాంకి అయినా సరే కొత్త కొత్త కథల్ని అందించాలని అనుకునే వారికి ZEE5 టీం అవకాశం కల్పిస్తోంది. ఇండస్ట్రీలోకి రావాలని అనుకునే వారికి, తమ కథల్ని ప్రపంచానికి చాటిచెప్పాలని అనుకునే కొత్త వారికి ZEE సంస్థ సదావకాశాన్ని కల్పిస్తోంది. హైదరబాద్‌లో ఈ ఆడిషన్‌ను నిర్వహిస్తున్నారు. సారథి స్టూడియో ఎదురుగా మెట్రో స్టేషన్ సమీపంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఈ ఆడిషన్స్ జరుగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ ఆడిషన్స్ నిర్వహించనున్నారు. మరిన్ని వివరాల కోసం 9397397771 సంప్రదించగలరు.



ఈ క్రమంలో ZEE5 చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనురాధ గూడుర్ మాట్లాడుతూ .. 'ఇండస్ట్రీలోకి రావాలని అనుకునే వారు.. కొత్త కథలతో రాణించాలని అనుకునే వారికి మా ZEE రైటర్స్ రూం ఆహ్వానం పలుకుతోంది. కొత్త వారికి ఇదొక అద్భుతమైన అవకాశం. ఈ న్యూ టాలెంట్ రానున్న తరాన్ని, సినిమా కథల్ని మలిచే తీరుని మార్చగలరు. డిఫరెంట్ కంటెంట్‌తో కొత్త వారు ఇక్కడ అద్భుతాలు సృష్టించవచ్చు' అని అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756